విజయవాడ వార్త



బంగాళాఖాతంలో అక్వాన్ తుఫాన్

అందరూ అప్రమత్తంగా ఉండాలి

కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, నవంబర్ 16 (ప్రభాతవార్త): కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు అక్వాన్ తుఫాను ముప్పు పొంచి ఉన్నందున యావత్తు అధికార యంత్రాంగం, ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని కృష్ణాచేపట్టాలని జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీవిజ్ఞప్తి చేశారు. అక్వాన్ తుఫాన్ ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి అప్రమత్తతతో ఉండాలని, పరస్పర సమన్వయంతో ముందస్తు



జాగ్రత్త చర్యలు చేపట్టాలనికలెక్టర్ ఆదేశించారు. తుపాను ప్రభావంతో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రాణ, ఆస్తి నష్టాలను సాధ్యమైనంతవరకు నివారించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించిన వాతావరణ సమాచారం మేరకు, నవంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఆగ్నేయ, దాన్ని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం కొనసాగుతోందని, ఇది గత ఆరు గంటల్లో గంటకు సుమారు 6 కిలోమీటర్ల వేగంతో కదులుతూ, ప్రస్తుతం చెన్నైకు 700 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 800 కిలోమీటర్లు, గోపాల్‌పూర్‌కు 910 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపారు. ఈ తీవ్ర వాయుగుండం సోమవారం సాయంత్రానికి తుపానుగా, మంగళవారం నాటికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందని, పశ్చిమవాయవ్య దిశగా కదులుతూ 20వ తేదీ మధ్యాహ్నానికి అతి తీవ్ర తుపానుగా నెల్లూరు-తుని మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుపాను ప్రభావంతో కోస్తాంధ్రలో గురు, శుక్రవారాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేశారు. తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ నుంచి సంబంధిత జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీసీపీడీసీఎల్ విద్యుత్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అత్యవసర టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తుపాను ముందస్తు చర్యలపై పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు తమ పరిధిలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలను తక్షణమే ప్రారంభించి, అవసరమైన సిబ్బంది, యంత్రాలు, సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. తుపాను సమయంలో ఈదురుగాలుల కారణంగా చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలపై పడటం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే ప్రమాదం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ తీగలకు సమీపంలో ఉన్న చెట్ల కొమ్మలను ముందుగానే గుర్తించి, అవసరమైన చోట్ల ట్రిమ్మింగ్ పనులు చేపట్టాలని ఏపీసీపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన పక్షంలో తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకు అదనపు సాంకేతిక సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అవసరమైన విద్యుత్ స్తంభాలు, కేబుల్స్, ఇతర మరమ్మతు సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని, డివిజన్, మండల స్థాయిలో అధికారులు నిరంతరం అందుబాటులో ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు.

నడిమి తిరువూరులో శ్రీ వెంకటాచల స్వామి పుష్పయాగం



తిరువూరు, నవంబర్ 16, ప్రభాతవార్త : కార్తీక మాసం మొదటి సోమవారం నడిమి తిరువూరులో వేంచేసియున్న శ్రీ వెంకటాచల స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి అనుగ్రహంతో అందరికి మంచి జరగాలనే సంకల్పంతో ఆలయ చైర్మన్ పర్వతం శ్రీనివాసరావు మరియు కమిటీ సభ్యులు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు శ్రీ వేణుగోపాల చార్యులు వారి వేద మంత్రములతో స్వామి వారికి భక్త జనులచే వివిధ రకాల పుష్పాలతో పుష్పయాగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్ రావు, గుడిమెట్ల భాస్కర రావు, గుడిమెట్ల మురళి, గుడిమెట్ల వెంకటేశ్వర రావు, గుడిమెట్ల రమేష్, గుడిమెట్ల సురేష్, గుడిమెట్ల సతీష్,దంపతులు,అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

మూడు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఖరారుతొలివిడత విజయవాడ డివిజన్‌లో : కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

విజయవాడ,నవంబర్ 16 (ప్రభాతవార్త): ఎన్టీఆర్ జిల్లాలో గ్రామ పంచాయతీసాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, పారదర్శకంగా,నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లుజిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశతెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన మీడియా సమావేశంలోకలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్‌ప్రకారం జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైనకార్యాచరణ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. తొలివిడతగా విజయవాడరెవెన్యూ డివిజన్ లోనూ, రెండ విడతలో నందిగామ రెవెన్యూ డివిజన్ పరిధిలోనూ,తిరువూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడవ విడత పంచాయతీ ఎన్నికలునిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లాలోని 16 మండలాల పరిధిలోమొత్తం 288 గ్రామ పంచాయతీలు, 3,088 వార్డులు, 3,287 పోలింగ్ కేంద్రాలు ఉండగా,8,35,515 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 4,06,803 మంది పురుషులు, 4,28,680 మందిమహిళలు, 32 మంది ఇతర ఓటర్లు ఉన్నారని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం మొదటి విడత పోలింగ్‌నవంబర్ 26న, రెండవ విడత నవంబర్



29న, మూడవ విడత డిసెంబర్ 2న ఎన్నికలునిర్వహించనున్నారు. అవసరమైన చోట్ల రీపోలింగ్‌కు నవంబర్ 27, 30, డిసెంబర్ 3తేదీలను నిర్ణయించారు. పోలింగ్ ముగిసిన అనంతరం అదే రోజు ఓట్ల లెక్కింపుచేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

ఎన్నికల విధులకు 9,782 మంది సిబ్బంది

ల్లాలోని 3,287 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 3,615 మంది ప్రిసైడింగ్‌అధికారులు, 6,167 మంది ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 9,782 మందిని ఎన్నికలవిధుల కోసం గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించేసిబ్బందికి దశలవారీగా శిక్షణ అందించి, ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహనకల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పత్రాలు, ఇతర సామగ్రిని సిద్ధం చేయడంతో పాటు 16 మండలాల్లోపంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలసిబ్బంది, సామగ్రి, పర్యవేక్షణ బృందాల రవాణా కోసం 395 బస్సులు, 116 ఇతరవాహనాలు కలిపి మొత్తం 511 వాహనాలను సమకూర్చేందుకు చర్యలు చేపట్టినట్లుపేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీస్,రెవెన్యూ తదితర శాఖల సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక, పోలింగ్‌కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు తదితర పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా ఎన్నికలప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, మండల స్థాయిలోమోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కోటి సోమవారం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాల నిర్వహణ



వత్సవాయి, నవంబర్ 16, ప్రభాతవార్త : మండలంలో కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం సందర్భంగా వచ్చిన సోమవారం తిదిని కోటి సోమవారం గా భక్తులు ఉదయం నుండే ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలకు చేరుకుని పెద్ద ఎత్తున అభిషేక ,పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన వత్సవాయిలో శ్రీ గంగా పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయము నందు ఉదయం నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అభిషేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయము నందు వేంచేసి ఉన్న కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి సమక్షంలో శ్రవణా నక్షత్రం సందర్భంగా భక్తులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి దీపాలు వెలిగించారు. అనంతరం స్వయంగా ఆలయంలో ఉన్న వాయు లింగానికి అభిషేక కార్యక్రమాలు చేసుకుని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదేవిధంగా గ్రామంలో ఉన్న మఠం శివాలయంలోనూ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయము నందు విశేషంగా అభిషేక కార్యక్రమాలు జరిగాయి. ఇదేవిధంగా మండలంలోని లింగాల, మక్కపేట, భీమవరం, ఇందుకు పల్లి, ఖమ్మంపాడు, పోలంపల్లి తదితర గ్రామాల్లో భక్తులు తెల్లవారుజామునుండే ఆయా శివాలయాల్లో విశేషంగా అభిషేక, అర్చన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజల ఫిర్యాదుకు నిబంధనలకనుగుణంగా శాశ్వత పరిష్కారం చూపించాలి : కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 16,ప్రభాతవార్త : ప్రజల నుండి అందే ప్రతి ఫిర్యాదును,సమస్యకు గల కారణాలను పూర్తిగా తెలుసుకొని, నిబంధనలకు అననుగుణంగా శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సిబ్బందిని ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో ఆయన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జోనల్ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి అందే ప్రతి ఫిర్యాదుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఫిర్యాదుదారులను పదేపదే కార్యాలయాలకు పదేపదే పిలిపించకుండా,సమస్య తలెత్తిన ప్రాంతానికి అధికారులు స్వయంగా వెళ్ళి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. పరిష్కరించేందుకు అవకాశం లేని ఫిర్యాదుల విషయంలో, ఏ నిబంధన లేదా ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం సమస్యను పరిష్కరించలేకపోతున్నారో ఫిర్యాదుదారులకు స్పష్టంగా, అర్థమయ్యే విధంగా తెలియచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు సమాధానం చెప్పే విషయంలో అధికారులు భాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 23 ఫిర్యాదులు స్వీకరించారు. వాటిపై సంబంధిత అధికారులకు తక్షణ చర్యలకు ఆయన ఆదేశించారు. వీటిలో పట్టణ ప్రణాళిక శాఖకు సంబంధించి అక్రమ నిర్మాణాలు,రోడ్ల ఆక్రమణలకు సంబంధించిన 6 ఫిర్యాదులు,ఇంజనీరింగ్ శాఖకు-6,ఎస్టేట్ విభాగం-1,సంవిన్యూ శాఖ-5,యూసిడి విభాగం-3,పబ్లిక్ హెల్త్



శాఖ-2 ఫిర్యాదులు అందాయని సిబ్బంది కమీషనర్‌కు వివరించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్లు ఎ.రవీంద్రరావు,డాక్టర్ డి.చంద్రశేఖర్,కె.ఋషంతల ,చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్‌రత్నకుమార్,చీఫ్ ఇంజనీర్ సత్యకుమారి,చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరి,డిప్యూటీ కమీషనర్(రెవిన్యూ) సృజన,పర్యవేక్షణ ఇంజనీర్లు చంద్రశేఖర్,కె.దుష్యంత్,అకౌంట్స్ ఆఫీసర్ బి.సత్య న్నారాయణమూర్తి, ఎస్టేట ఆఫీసర్ ఎ.శ్రీధర్, బయాలజిస్ట్ సూర్యకుమార్‌నాయక్,డిప్యూటీ డైరెక్టర్(హార్టికల్చర్) చంద్రశేఖర్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి.హరీష్, అకౌంట్స్ ఎగ్జామినర్ చక్రవర్తి,రీజినల్ ఫైర్ ఆఫీసర్ సిహెచ్ రత్నబాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ప్రోత్సాహకనిధులు

విజయవాడ, నవంబరు 16 (ప్రభాతవార్త): గ్రామాల్లో ఐక్యత, సామరస్యం,అభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యే గ్రామపంచాయతీలకు జనాభా ప్రాతిపదికన ప్రోత్సాహక నిధులు అందించనున్నట్లు జిల్లాకలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. 5వేలలోపు జనాభా కలిగిన గ్రామ పంచాయతీలకు రూ.15 లక్షలు. 5వేలకు పైబడి 10వేల వరకుజనాభా ఉన్న పంచాయతీలకు రూ.25 లక్షలు, 10వేల పైబడిన జనాభా కలిగిన పంచాయతీలకురూ.50 లక్షలు ప్రోత్సాహక నిధులు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలసంఘం మార్గదర్శకాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారితప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

12వ పీఆర్సీ కమిషన్‌ను కలిసిన ఏపిజెఎసి అమరావతి ఉద్యోగ సంఘాలు

విజయవాడ, నవంబరు 16 (ప్రభాతవార్త): ఎపి.జెఎసి. అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నాయకత్వంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు సోమవారం ఎ.పి. సచివాలయంలో పీఆర్సీ కమిషనర్ దినేష్ కుమార్ ను



మర్యాదపూర్వకంగా కలిశారు.గత 11వ ఆంధ్రప్రదేశ్ పీఆర్సీ వలన ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్రంగానష్టపోయారని, 12వ పిఆర్సీ నియామకంలో ఇప్పటికే తీవ్ర జాప్యం జరిగిన కారణంగా ప్రస్తుత 12వ పీఆర్సీ లో ఉద్యోగులకు, పెన్షనర్లకు న్యాయంజరగాలని, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు, అభిప్రాయాలుపరిగణనలోకి తీసుకుని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూవీలైనంత త్వరగా ఆరు నెలల్లోనే ప్రభుత్వానికి అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎ.పి. ప్రభుత్వ పదవీవిరమణ ఉద్యోగుల సంఘం, ఎపి పౌరసరఫరాలశాఖ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర విపత్తు స్పందన , అగ్నిమాపక సేవలశాఖ సంఘంగ్రామీణ నీటి సరఫరాశాఖ ఇంజనీర్ల సంఘం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులసంక్షేమ సంస్థ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అధికారుల సంఘం, స్టేట్ లాంగ్వేజ్‌టీచర్స్ అసోసియేషన్ (ఎస్ఎల్‌టీఏ ఏపీ), ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగంప్రతినిధులు పాల్గొన్నారు. పి.ఎస్.ఎస్.ఎన్.పి. శాస్త్రీ, డా. ఎస్.ఎస్.ఎన్. రాజు, జి. మోహన్ బాబు, ఆర్.ఎస్.ఎస్.ఎస్. రాజు, కె. చంద్రశేఖర్, ఇర్ఫాన్, ఎ. కుమార్ రెడ్డి, బి.ఎస్.ఆర్. ప్రసాద్, వి. అర్లయ్య, షేక్ బాజీ, జనకుల శ్రీనివాసరావు, వై.వి. బ్రహ్మం, అంకాల కొండయ్య, జి. శివానంద రెడ్డి, మహిళా విభాగం సెక్రటరీ జనరల్ పి. రజని, అసోసియేట్ చైర్‌పర్సన్ ఎస్. శివకుమారి రెడ్డి, ట్రెజరర్ వి.ఎస్. సాయిలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. అనూష లత, ఏపీఆర్ఎస్ఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. సంధ్య తదితరులు పాల్గొన్నారు

ఏపిలో రూ.50 వేల కోట్లతో క్లీన్‌మ్యాక్స్ స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులు

విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో రూ.50 వేల కోట్ల పెట్టుబడితో సమీకృత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల అభివృద్ధికి క్లీన్‌మ్యాక్స్ ఎన్విరో ఎనర్జీ సొల్యూషన్స్, ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. పవన, సౌర విద్యుత్ ద్వారా 3 గిగావాట్ల స్వచ్ఛ ఇంధన ఉత్పత్తితో పాటు 1 గిగావాట్ పంప్డ్ హైడ్రో స్టోరేజ్ ప్రాజెక్టులు ఇందులో ఉంటాయి. కర్నూలు జిల్లాలో నెయ్యా భాగస్వామ్యంతో ఏర్పాటు కానున్న 2 గిగావాట్ల గ్రీన్ కంప్యూట్ ఫ్యాక్టరీకి ఈ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ సరఫరా చేయనున్నారు. 2029 నాటికి



కనీసం 1.5 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను అందుబాటులోకి తెస్తామని విద్యుత్ ఉత్పత్తి, నిల్వ, పంపిణీ ఒకే సమీకృత వ్యవస్థలోకి తెస్తామని క్లీన్‌మ్యాక్స్ ఎండి కులదీప్ జైన్ తెలిపారు.

జనగణన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి : కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ కార్పొరేషన్,నవంబరు 16,ప్రభాతవార్త : జనగణన ప్రక్రియన పారదర్శకంగా,ఖచ్చితత్వంతో నిర్వహించేలా చూడాలని మున్సిపల్ కమీషనర్,ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం లోని నూతన భవనంలో జనగణన ఫేజ్-2కు సంబంధించి ఫీల్డ్ ట్రైనర్లకు నిర్వహించిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిటీ సెన్సస్ ఆఫీసర్,అదనపు కమీషనర్(జనరల్)ఎ.రవీంద్రరావు అధ్వర్యంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జనగణన ప్రక్రియలో క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి శిక్షణ ఎంతో కీలకమన్నారు. జణగణనకు సంబంధించిన మార్గదర్శకాలు,విధివిధానాలు,సమాచార సేకరణ పద్ధతులపై ప్రతి ఒక్కరికీ పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో భాధ్యతాయుతంఆ అమలు చేస్తూ,జనగణన ప్రక్రియను పారదర్శకంగా,ఖచ్చితత్వంతో నిర్వహించేలా చూడాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించే వివరాలను జాగ్రత్తగా నమోదు చేయడంతో పాటు,నిర్దేశించిన నిబంధనలు,గడువులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ ట్రైనర్ సిహెచ్ వెంకటరమణ,మాస్టర్ ట్రైనర్లు డాక్టర్ పద్మనాభం,డాక్టర్ రమేష్,డాక్టర్ నవీన,పాఠశాల ఉపాధ్యాయులు,లెక్చరర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో రెండవ రోజు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు

వత్సవాయి, నవంబర్ 16, ప్రభాతవార్త : మండలంలో జరగనున్న 18 ఎంపిటిసిలకు గాను నామినేషన్లు రెండవ రోజైన గురువారం పోటా పోటీగా తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆయా స్థానాల నుండి తమ నామినేషన్ దాఖలు చేశారు. మండలంలో




పోలంపల్లి ఎంపిటిసి స్థానానికి తెలుగుదేశం పార్టీ మద్దతుతో సిపిఎం పార్టీ తమ అభ్యర్థి చేత నామినేషన్ దాఖలు చేసింది. మండల వ్యాప్తంగా ఆయా పార్టీల నుండి 45 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఈ దఫా మండల పరిషత్ స్థానం ఎస్సీ మహిళలకు కేటాయించారు. అలాగే జడ్పిటిసి స్థానం జనరల్ కు కేటాయించగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు తమ నామినేషన్ దాఖలు చేశారు. ఈయన గతంలో వత్సవాయి గ్రామ సర్పంచ్ గా, మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా తమ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పోలంపల్లి గ్రామానికి చెందిన కాటేపల్లి రవికుమార్ జడ్పిటిసి స్థానం కొరకు తమ నామినేషన్ దాఖలు చేశారు. ఈయన సుదీర్ఘ కాలం పాటు పోలంపల్లి సహకార సంఘ అధ్యక్షులుగా పని చేశారు. వీరి సతీమణి రామలక్ష్మి గత మండల పరిషత్ పాలకవర్గంలో వైస్ ఎంపిపిగా పని చేశారు. మండల వ్యవస్థ ఏర్పడిన ప్రారంభంలో తెలుగుదేశం, సిపిఎం మిత్రపక్షంలో భాగంగా సిపిఎం పార్టీ నుండి గంటా నాంచారయ్య ఎస్సీ సామాజిక వర్గం నుండి ఎంపిపిగా పని చేశారు. ఇదేవిధంగా సిపిఎం పార్టీనుండే ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పల్లె కంటి భాగ్యమ్మ ఎంఎంపిపిగా పనిచేశారు. మరలా రెండున్నర దశాబ్దాల తర్వాత ఎంపిపి స్థానం ఎస్సీ మహిళకు కేటాయించారు. ఈ క్రమంలో ఎంపిపిలుగా ఇస్లావత్ హనుమ, పెంటి శ్రీనివాసరావు, ధారావత్ రూప్ల, గుర్రం కోటేశ్వరావు, జొన్నలగడ్డ సుచరిత, కొలుసు రమాదేవిలు ఇప్పటివరకు ఎంపిపిలుగా పని చేశారు. జడ్పిటిసి సభ్యులుగా తొండపు దశరథ జనార్దన్‌రావు,



తొండపు రవికుమార్, రాయల సైదమ్మ, పొదిల లక్ష్మీనారాయణ, లావుడియా కమల, ఏసపోగు దేవమణి తదితరులు పనిచేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఆయా పార్టీలు తమ విజయం కోసం నామినేషన్ పర్వం నుండే సమాయత్తమవుతున్నాయి.

రాత్రిపూట కోర్టుల నిర్వహణ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ తిరువూరు న్యాయవాదుల కోర్టు విధుల బహిష్కరణ

తిరువూరు, నవంబర్ 16, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా రాత్రిపూట కోర్టుల నిర్వహణ చేపట్టాలనే ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం తిరువూరు న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సంకురాత్రి జనార్దనరావు మాట్లాడుతూ రాత్రిపూట కోర్టుల నిర్వహణ వల్ల కక్షిదారులతో పాటు న్యాయవాదులు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. న్యాయవాదుల వృత్తిపరమైన సమస్యలు, కక్షిదారుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రాత్రిపూట కోర్టుల నిర్వహణ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.



వైకాపాకు చెందిన 25 కుటుంబాలు తెదేపాలో చేరిక

తిరువూరు, నవంబర్ 16, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని సమక్షంలో వైసిపి నాయకుడు బొల్లెపోగు బాబురావుతో పాటు వైసిపికి చెందిన 25 కుటుంబాలు కేశినేని శివనాథ్ చిన్ని సమక్షంలో ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీలో జాయిన్ అవ్వటం జరిగింది. ఈ సందర్భంగా కేశినేని చిన్ని మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్'ల 2047 విజన్‌లో భాగంగా చేస్తున్న అభివృద్ధి కూటమి సంక్షేమ పథకాలు కూటమి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తీసుకెళ్లాలని సూచించిన విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని ఈ చేరికలు మండల టిడిపి నాయకుల సమక్షంలో జరిగింది.



మహిళా హోంగార్డు కుటుంబానికి రూ.2.11 లక్షల ఆర్థిక సాయం

గుంటూరు క్రైమ్,నవంబర్ 16,ప్రభాతవార్త : పోలీసు శాఖలో 31 ఏళ్లపాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డు నాగాటి కరుణకుమారి కుటుంబానికి తోటి హోంగార్డులు అండగా నిలిచారు. తమ ఒకరోజు వేతనాన్ని స్వచ్ఛందంగా విరాళంగా అందించి సమకూర్చిన రూ.2,11,680 నగదును జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆమె కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఒక కుటుంబ సభ్యులేనని, తోటి సిబ్బందికి కష్టం వచ్చినప్పుడు అండగా నిలవడం అభినందనీయమన్నారు. 31 ఏళ్లపాటు క్రమశిక్షణతో విధులు నిర్వహించి సేవలు పూర్తి చేసుకున్న కరుణకుమారి కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

ఉపాధి అవకాశాలపై నేడు భాగస్వాముల సమావేశం

**ఆచార్య నాగార్

కమనీయం...శ్రీ పుష్పయాగ మహోత్సవం

-భావదేవుని ఆలయానికి పోటెత్తిన భక్తులు -భక్తులకు కనువిందు చేసిన పుష్పయాగం

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయంలో కార్తీక శుద్ధ సప్తమి, శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ స్వామివారికి శ్రీ పుష్పయాగ మహోత్సవాన్ని నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ మంతెన అనుపమ, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ పుష్పయాగాన్ని నిర్వహించాలని తలంచి, ఆ కార్యక్రమాన్ని శ్రీ



భావదేవుని కరుణాకటాక్షాలతో దిగ్విజయంగా పూర్తి చేశారు. క్వింటాళ కొద్ది వివిధ రకాల పుష్పాలను తెచ్చి దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వేంచేపుచేసి కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అనుపమ మాట్లాడుతూ లోక కళ్యాణార్థం, లోకోపద్రవాలు తొలగి రాజు, రాష్ట్ర, పట్టణ, గ్రామీణాభివృద్ధి కలిగి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. బ్రహోత్సవాలు, నిత్యకైంకార్యాల సమయంలో అర్చకులు, పరిచారకులు, భక్తుల వల్ల తెలిసి తెలియక ఏవైనా తప్పులు, లోపాలు(మంత్ర లోపం, క్రియా లోపం వంటివి) జరిగితే, ఆ దోషాల నుంచి ఉపశమనం(ప్రాయశ్చిత్తం) అభించడానికి ఈ యాగం చేస్తారని చెప్పారు. ధర్మకర్తల మండలి డైరెక్టర్ శిఖాకొల్లి గుర్నాధరావు మాట్లాడుతూ ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాలయ అధికారులు పుష్పయాగం చేయాలనే తలంపుతో ముందుకు సాగగా భక్తులు కూడా మీ వెంట మేమున్నామంటూ వెన్నుతట్టి ప్రోత్సహించడంతోపాటు తమవంతు సహాయ సహకారాలు అందించారన్నారు. భక్తుల సహకారం ఇదేవిధంగా కొనసాగితే దేవాలయంలో అనేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ధర్మకర్తల మండలి సిద్ధంగా ఉందన్నారు. స్వామివారికి కైంకర్యాలు, ఉత్సవాలు సక్రమంగా నిర్వహించడం ద్వారా దేశం, లోకం, ప్రాంతం అంతా సుభిక్షంగా ఉంటుందన్నారు. ఆగమ శాస్త్రాల ప్రకారం...పుష్పయాగం చేయడం అశ్వమేధ యాగం చేసినంత పవిత్రమైన ఫలాన్ని ఇస్తుందని శాస్త్ర ప్రమాణంగా ఉందన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తుల పేరున గోత్రనామార్చన జరిగింది. భక్తులకు పెద్ద ఎత్తున తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో అసిస్టెంట్ కమిషనర్ మంతెన అనుపమ ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని ప్రముఖులు, చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.

మంగళగిరిలో 62 డివిజన్లకు మేయర్ 21, కార్పొరేటర్లుగా 509 నామినేషన్లు



మంగళగిరి, నవంబరు 16, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ ఎన్నికల్లో 62 డివిజన్ల కార్పొరేటర్ స్థానాలకు మొత్తం 509 నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. ఈ నెల 14 నుంచి 16 వరకు నామినేషన్లు స్వీకరించగా, చివరి రోజు సోమవారం ఒక్కరోజే 398 నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.మూడు రోజుల్లో వైఎస్సార్సీపీ తరపున అత్యధికంగా 184 నామినేషన్లు దాఖలయ్యాయి. టీడీపీ తరపున 168, జనసేన తరపున 50 నామినేషన్లు వచ్చాయి. స్వతంత్రుల నుంచి 50 నామినేషన్లు దాఖలయ్యాయి.చివరి రోజు అత్యధికంగా 39వ డివిజన్‌లో 13 నామినేషన్లు వచ్చాయి. 16వ డివిజన్‌లో 12, 46వ, 60వ డివిజన్లలో 11 చొప్పున దాఖలయ్యాయి. మూడు రోజుల లెక్కలో 13వ డివిజన్‌లో అత్యధికంగా 15 నామినేషన్లు నమోదయ్యాయి.

మూడు రోజుల్లో దాఖలైన నామినేషన్లు

వైఎస్సార్‌సీపీ తరపున184 నామినేషన్లు, టీడీపీ తరపున 168 నామినేషన్లు,జనసేన తరపున50 నామినేషన్లు, సీపీఎంతరపున 20నామినేషన్లు,సీపీఐ తరపున 15 నామినేషన్లు,కాంగ్రెస్‌తరపున 8నామినేషన్లు,బీజేపీ తరపున6 నామినేషన్లు,బీఎస్పీ తరపున 2 నామినేషన్లు, ఎన్సీపీ0, ఇతర పార్టీలు6,స్వతంత్రులుగా 50 మంది నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు మూడు రోజుల వ్యవధిలో మొత్తం 509 మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ప్రక్రియ మధ్యాహ్నం మూడు గంటలకు ముగిసింది. పలువురు అభ్యర్థులు నామినేషన్ కేంద్రానికి తమ పత్రాలను సమర్పించేందుకు సకాలంలో చేరుకోకపోవడంతో అధికారులు వారి పత్రాలను తీసుకునేందుకు నిరాకరించారు. సమయం లేకపోవడంతో అభ్యర్థులు హడావుడిగా పరుగులు తీసినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదు.. భారీ ఊరేగింపులు, ప్రదర్శనలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చుతూ డీజే శబ్దాలు నడుమ నామినేషన్ల పర్వం కోలాహలంగా, ఆట్టహాసంగా సాగింది.ప్రధానంగా 17వ డివిజన్ కూటమి తరపున టిడిపి అభ్యర్థి భోగి శ్రావ్య, 20 వ డివిజన్ నుంచి కూటమి అభ్యర్థినిగా షేక్ సాదిక, 21వ డివిజన్ నుంచి కూటమి అభ్యర్థిగా షేక్ రియాజ్ 17వ డివిజన్ నుంచి వైఎస్ఆర్సిపి సిపిఎం బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా చిన్ని తిరుపతయ్య తదితరులు నామినేషన్లు దాఖలు చేసిన వారిలో ఉన్నారు. పలు డివిజన్ల లో ఒకే పార్టీకి చెందిన అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ప్రధానంగా జనసేన పార్టీ నుంచి రెబల్ అభ్యర్థులుగా బరిలో దిగుతున్నారు. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు సిఐలు వీరస్వామి బ్రహ్మం పోలీస్ సిబ్బంది నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీడీఓ అత్తోట దీప్తి



తెనాలి మున్సిపాలిటీ నవంబర్16(ప్రభాతవార్త): తెనాలి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాటును పూర్తి చేసినట్టు ఎంపీడీఓ అత్తోట దీప్తి తెలిపారు.ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎంపీడీవో అత్తోట దీప్తి సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు.మండల పరిధి లోని కొలకలూరు,కొలవరం గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ స్టేషన్లలో ఓటర్లకు కల్పించే మౌలిక వసతులను ఆడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.


తెనాలి డివిజన్లో పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. గుంటూరు జిల్లాలోని తెనాలి రెవెన్యూ డివిజన్ పరిధిలో తెనాలి, కొల్లిపర మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని,నవంబర్ 18న నోటిఫికేషన్, 20 వరకు నామినేషన్ల స్వీకరణ, 21న పరిశీలన, 24న ఉపసంహరణ ప్రక్రియ పూర్తవుతుందని,నవంబర్ 29న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతారని ఎంపీడీఓ తెలిపారు.

సమన్వయంతో ముందుకు సాగుతున్నాం

కూటమి నాయకులు స్పష్టీకరణ

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: మునిసిపల్ ఎన్నికల్లో టిడిపి,జెఎస్పీ, బిజెపి(కూటమి)సమన్వయంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ స్పష్టం చేశారు. కొన్ని వార్డుల్లో రెబల్‌గా అభ్యర్థులు బరిలోకి దిగారని, వారిని ఉపసంహరించే బాధ్యత ఆయా పార్టీలదేనన్నారు. కూటమి ధర్మం ప్రకారం కూటమిలోని పార్టీలు నడుచుకోవాల్సిందేన్నారు. 2024ఎన్నికల్లో కూటమి గా ఏర్పడడం వల్లే భారీ విజయాన్ని సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఇటీవల జరిగిన ఎంపిటీసి ఎన్నికల్లో కూడా భారీ విజయాలను నమోదు చేయడం జరిగిందన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్లే అన్నీ పార్టీలకు మెజార్టీలు కూడా బాగా వచ్చాయన్న విషయాన్ని గుర్తు చేశారు. సీట్ల కేటాయింపులో భాగంగా టిడిపికి-31,జనసేనకు-8,బిజెపికి-1 వార్డును కేటాయించినట్లు చెప్పారు. జనసేన పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అదిష్ఠానం మాటే శిరోధార్యమన్నారు. టిడిపి, జనసేన అధిష్టానం ఒక నిర్ణయానికి వచ్చాకే 8వార్డులు తీసుకోవడానికి ఒప్పందం కుదిరిందన్నారు. అధిష్ఠానం ఎవరినైతే నియమించిందో వారికి మాత్రమే బి ఫారాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ అధిష్టానం పొన్నూరు పురపాలక సంఘంలో



1,3,4,9,16,22,24,38వార్డులను జనసేనకు కేటాయించినట్లు చెప్పారు. బిజెపికి 40వ వార్డు కేటాయింపు జరిగిందన్నారు. మిగిలిన 31వార్డుల్లో టిడిపికి కేటాయించినట్లు చెప్పారు. కూటమి పార్టీల మధ్య పరస్పర అవగాహన సమన్వయం, ఐక్యతతోనే సీట్ల సర్దుబాటు జరిగిందన్నారు. ఎవరికైతే ఏ వార్డు కేటాయించబడిందో ఆయా పార్టీల అభ్యర్థులే అక్కడ పోటీలో ఉంటారని చెప్పారు. సమావేశంలో బిజెపి నాయకులు కలపాల శ్రీనివాసరావు, కలపాల విజయలక్ష్మి, టిడిపి నాయకులు ఆకుల సాంబశివరావు, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెబ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, పఠాన్ అహమ్మద్‌ఖాన్, లక్ష్మీయనారాయణచౌదరి, బొర్రు రామారావు, గోగినేని రజనీకుమార్ తదితరులున్నారు.

చిత్రలేఖనంతో సృజనాత్మకశక్తిని వెలికితీయవచ్చు

గ్రంథాలయాధికారి నాగసాంబశివనాయక్

కొల్లిపర,నవంబరు 16 ప్రభాతవార్త: చిత్రలేఖనం పోటీలు నిర్వహించటం ద్వారా విద్యార్థులలో దాగిఉన్న సృజనాత్మకశక్తిని వెలికితీయవచ్చుని వల్లభాపురం గ్రంధాయాధికారి నాగసాంబశివనాయక్ పేర్కొన్నారు.



మండలంలోని వల్లభాపురం, తూములూరు, మున్నంగి శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయాధికారులు సత్యమ్మ,జ్యోతి పర్యవేక్షణలో జరుగుతున్న 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు చిత్రలేఖనం, డిబెట్, వ్యాచరచన,స్పోట్స్ పోటీలు నిర్వహించారు. డాక్టర్. ఎస్ ఆర్ రంగనాధన్,అయ్యంకి వెంకట రమణయ్యలను స్మరిస్తూ గ్రంథాలయ ఉద్యమంలో వారు చేసిన కృషిని గురించి విద్యార్థులకు గ్రంథాలయాధికారులు వివరించారు.ఈ సందర్భంగా నాగసాంబశివనాయక్ మాట్లాడుతూ మన సంస్కృతి,సంప్రదాయాలు మరచిపోకుండా భద్రపరిచే బాండాగారం గ్రంథాలయం అన్నారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు,మహిళలకు చివరి రోజున బహుమతి ప్రధానం చేయనున్నట్లు పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులకు,మహిళలకు మ్యూజికల్‌చైర్స్ ఆటలపోటీలు నిర్వహించారు.ఆయా కార్యక్రమాలలో గ్రామపెద్దలు, పాఠకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నామినేషన్ల కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించిన ఎస్ఐ ప్రసాద్

కొల్లిపర,నవంబరు 16 ప్రభాతవార్త: నామినేషన్ల కేంద్రాల వద్ద ఏర్పాట్లను పరిశీలించటం జరిగిందని ఎస్ఐ ప్రసాద్ అన్నారు.ఈ నెల 18 వ



తేదీ నుంచి కొల్లిపర మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలో ఏర్పాటు చేసిన 8 పంచాయతీ నామినేషన్ల కేంద్రాల వద్ద ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

వాసవిక్లబ్ సేవలను గుర్తించిన రైల్వేశాఖ

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: పొన్నూరు వాసవిక్లబ్ సేవలను రైల్వేశాఖ గుర్తించింది. ఇటీవల మురసు తుఫాను కారణంగా పద్మావతి ఎక్స్‌ప్రెస్ నిడుబ్రోలు రైల్వే స్టేషన్‌లో నిలిపివేయడం జరిగింది. దాదాపుగా ఒక రోజు మొత్తం రైల్వే స్టేషన్‌లో నిలిపివేయడంతో ప్రయాణీకులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం ఆ చెవిన ఈ చెవిన పడి చివరికి వాసవిక్లబ్ నాయకులకు తెలిసింది. దీంతో వారు రంగంలోకి దిగి ప్రయాణీకులకు వెజ్ బిర్యాని, బిస్కట్ ప్యాకెట్లు, మంచినీటి సీసాలు, అరటిపళ్ళు,టమోటాబాత్ తదితర ఆహార పదార్థాలను అందజేశారు. ఈ విషయాన్ని స్థానిక రైల్వే అధికారులు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డిఆర్ఎంకు చేరింది. దీంతో రైల్వే అధికారులు వాసవిక్లబ్ సేవలను అభినందిస్తూ అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వాసవిక్లబ్ నాయకులు, కార్యకర్తలు వాలంటీర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పోలిశెట్టి విజయకుమార్, వెల్లంపల్లి ప్రవీణ్, సభ్యులు ఆకె కిషోర్, కొత్తూరి శ్రీనివాసరావు, రూపేష్, సుగ్గల ప్రసన్నారావు తదితరులున్నారు.

భారీగా నామినేషన్ల దాఖలు

-ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
-అసిస్టెంట్ ఎలక్షన్ అధారిటీ అధికారి ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: పొన్నూరు పురపాలక సంఘానికి నిర్వహించేబోయే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ సోమవారంతో ముగిసిందని అసిస్టెంట్ ఎలక్షన్ అధారిటీ అధికారి, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. ఛైర్‌పర్సన్ అభ్యర్థిత్వం కోసం 10మంది నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు. కౌన్సిలర్ అభ్యర్థిత్వం కోసం 200నామినేషన్లు దాఖలైనట్లు చెప్పారు. ఛైర్‌పర్సన్ కోసం టిడిపి-3, వైకాపా-3, జెఎస్పీ-2, బిస్పీ-2,కాంగ్రెస్-1 నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు. కౌన్సిలర్‌కు సంబంధించి టిడిపి-81, వైకాపా-75, జెఎస్పీ-40, బిజెపి-3,కాంగ్రెస్-1 నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఛైర్‌పర్సన్ పదవికి షేక్ బీబీజాన్(వైకాపా), కాంద్రు విజయలక్ష్మి(టిడిపి), షేక్ సమీమున్నీసా(జనసేన), యరసాని సరిత(జనసేన), షేక్ నాజిని (వైకాపా), పొందుగల అరుణ (బిఎస్పీ) నామినేషన్లను దాఖలు చేసినట్లు చెప్పారు. మంగళవారం నామినేషన్ల పరిశీలన కార్యక్రమం జరుగుతుందని, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులందరూ పాల్గొనాలని కమిషనర్ కోరారు.







చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ప్రధానోపాధ్యాయుడు బసవయ్య

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రధానోపాధ్యాయుడు బసవయ్య సూచించారు.



మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాల క్రీడాకారులకు పి.ఝాన్సీలక్ష్మి సుమారు రూ.10వేలు విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్‌ను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు బసవయ్య మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా విద్యనభ్యసించడంతోపాటు క్రమశిక్షణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. ఆటల్లో రాణించడం ద్వారా ఉద్యోగాలు పొందేందుకు కొంత వెసులుబాటు లభిస్తుందన్నారు. దాత ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించాలనే సదుద్దేశంతోనే తాను ఈ డ్రెస్‌ను ఇప్పించాలనుకున్నట్లు చెప్పారు. విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి ఖ్యాతి తేవాలని కోరారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు డి.సరళాదేవి, వై.వరలక్ష్మి, పాగోలు వాసు, సుధారాణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామపంచాయితీ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు

పొన్నూరు, నవంబరు 16,ప్రభాతవార్త: మండలంలోని అన్నీ గ్రామ పంచాయితీలకు సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఎంపిడిఓ గుమ్మా చంద్రశేఖరరావు తెలిపారు. ఈ నెల 18న ఎన్నికల నోటీసు జారీ, వార్డు వారి ఓటర్ల జాబితా ప్రదర్శన.20న నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ(సాయంత్రం 5గంటల వరకు), 21వ తేదీ ఉదయం 8గంటల నుంచి నామినేషన్ల పరిశీలన, 22న నామినేషన్ల తిరస్కరణపై అప్పీళ్ళ దాఖలుకు చివరి తేదీ.23న అప్పీళ్ళకు సంబంధించి పరిష్కారం.24న అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ(మధ్యాహ్నం 3గంటల వరకు),అదేరోజు పోటీలు ఉన్న అభ్యర్థుల తుది జాబితా విడుదల. 29న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్, అదేరోజు మధ్యాహ్నం 2గంటల నుండి ఓట్ల లెక్కింపు, 30న అవసరమైన చోట రీపోలింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఎన్నికల ప్రవర్తనావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అర్హులైన ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ వేముల శ్రీనివాసరావు ఉన్నారు.

హిందూ ఫార్మసీ కళాశాలలో ఘనంగా ముగిసిన ఏపీ హ్యాంఫెస్ట్ 2026

గుంటూరు విద్య, నవంబర్ 15 ప్రభాతవార్త : హిందూ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఆదివారం ఏపీ హ్యాంఫెస్ట్ - 2026 ఘనంగా నిర్వహించారు. హామ్ రేడియో సాంకేతికతపై విద్యార్థులు, యువతలో అవగాహన పెంపొందించడం, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ సమాచార వ్యవస్థగా దాని ప్రాధాన్యతను చాటిచెప్పడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.గుంటూరు నగర మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వివిఐటీ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ ఎలక్ట్రానిక్స్, హామ్ రేడియో ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. డాక్టర్ మల్లెంపల్లి పెరుమాళ్లు, బైర్రెడ్డి మల్లికార్జున రావు, కన్వీనర్ డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు



తెలంగాణ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి సుమారు 110 మంది హామ్ రేడియో ఆపరేటర్లు పాల్గొన్నారు. ఎనిమిది పాఠశాలలు, ఐదు కళాశాలలు, రెండు విశ్వవిద్యాలయాలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. మేయర్ లక్ష్మీ అపర్ణ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న ప్రయోగాలు, ఎంకేతిక నమూనాలు తనను ఆకట్టుకున్నాయని తెలిపారు. హామ్ రేడియోపై ఆసక్తి పెరిగిందని, తాను కూడా హామ్ ఆపరేటర్‌గా మారాలనే ప్రేరణ కలిగిందని అన్నారు. యువత ఇలాంటి శాస్త్రీయ, సాంకేతిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. హామ్ రేడియో భవిష్యత్ తరాలకు చేరువ కావాలని, పాఠశాలలు, కళాశాలల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఇతర ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, యాంటెన్నా సాంకేతికత, శాటిలైట్ కమ్యూనికేషన్ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా విద్యార్థుల ప్రయోగాలు, నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విపత్తుల సమయంలో హామ్ రేడియో ద్వారా అత్యవసర సమాచార సేవలు అందించే విధానాలపై సాంకేతిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా హామ్ రేడియో రంగంలో విశేష సేవలందిస్తున్న 14 మంది సీనియర్ ఆపరేటర్లను ఘనంగా సత్కరించారు. అలాగే, గత మూడు నెలలుగా ఈ కార్యక్రమ విజయానికి కృషి చేసిన కోకన్వీనర్ రామకృష్ణ, రమణమూర్తి, బాలసుబ్రహ్మణ్యం, అనువ ప్రసాదు, వేల్పూరి సీతారాములు, కుమారి ఝాన్సీ తదితర నిర్వాహకులను ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. అందరి సమిష్టి కృషి, సహకారంతో ఏపీ హ్యాంఫెస్ట్ - 2026 విజయవంతమైందని కన్వీనర్ డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలి

-మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి

కొల్లిపర,నవంబరు 16 ప్రభాతవార్త: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని కొల్లిపర,దావులూరు, శివలూరు,వల్లభాపురం, మున్నంగి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటంతో అధికారులు పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కనీసం మద్దతు ధర 75 కిలోలకు సాధారణ రకం రూ.1830,గ్రేడ్ ఏ రకం 75 కిలోలకు రూ.1845 లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు.



గ్రంథాలయాలు విద్యార్థులకు విజా'న భాండాగారాలు

గుంటూరు విద్య నవంబర్ 15 ప్రభాతవార్త : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, గ్రంథాలయ పుస్తక పఠనం వలన మానసిక ఉల్లాసం కలిగి, మేధాశక్తి పెరుగుతుందని, ప్రాపంచిక జ్ఞానం పొందవచ్చని ఎస్టీయూ



రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు తెలిపారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన మరియు గ్రంథాలయ వారోత్సవాల అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గేరా మోహనరావు మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తికి, విద్యావ్యాప్తికి, ప్రజలలో ఐక్యతను పెంపొందించడానికి గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నానని తెలిపారు. నేటి యువత సెల్ ఫోన్లు, ఇంటర్నెట్ కు బానిసలు కాకుండా, గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు, రవీంద్ర, ఆనందరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మశీ విద్యార్థులకు మధుమేహం పై అవగాహన సదస్సు

గుంటూరు విద్య నవంబర్ 16 ప్రభాతవార్త: హిందూ ఫార్మసీ కళాశాలలో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఫార్మసీ విద్యార్థులకు అవగాహనా సదస్సు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. నాగభూషణం తెలియ చేశారు.ఈ సమావేశానికి కళాశాల కార్యదర్శి ఎస్.వి.ఎస్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ డయాబెటాలజిస్ట్ ఎస్.వి.ఆర్. హాస్పిటల్ అధిపతి డా.వి.వి.రామకుమార్ ని పరిచయం చేసారు.డా.వి.వి.రామకుమార్ మాట్లాడుతూ మధుమేహం మనదేశంలో అందోళన గల స్థాయిలో విస్తరిస్తుందని ప్రజల్లో అవగాహన పెంచటం ద్వారా దీని వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలియచేసారు. డయాబెటీస్ లోని రకాలు, వాటి లక్షణాలు, వ్యాధి నిర్ధారణకు చేయవలసిన పరీక్షలు, చికిత్సకు అందుబాటులో ఉన్న ఔషధాలను మరియు ఇన్సులిన్ లోని రకాలు, అవి పనిచేయు విధి విధానాలను గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిని కళాశాల యాజమాన్యం వారు అధ్యాపకులు శాలువ పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎ. ప్రత్యూష, ఫార్మా.డి. డైరెక్టర్ డా.పి.సీతారామయ్య, హెచ్.ఓ.డి. డా.ఎన్. హేమకుమారి తదితర అధ్యాపకులు ఫార్మసీ ప్రాక్టీసు విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులు లక్ష్యాలను సాధించాలి

మున్సిపల్ కమీషనర్ సాంబశివరావు

రేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త: విద్యాభివృద్ధిలో భాగంగా విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలని రేపల్లె మున్సిపల్ కమీషనర్ కాకర్ల సాంబశివరావు అన్నారు. సోమవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్

పల్నాడు జిల్లా వార్త

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌లో నకరికల్లు విద్యార్థి ప్రతిభ

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నకరికల్లు, నవంబర్ 16 ప్రభాతవార్త : పల్నాడు జిల్లా స్థాయి నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో నకరికల్లు మండలం, చల్లగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.లక్ష్మీ నాగ చైతన్య ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు.నవంబర్ 13న మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన ఈ జిల్లా స్థాయి పోటీల్లో జిల్లా వ్యాప్తంగా సుమారు 120 ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇందులో విద్యార్థి రూపొందించిన ఖిళి5 ఫర్ వేస్ట్ మేనేజ్‌మెంట్ఖి (ళి5 ఫర్ వేస్ట్ మానేజ్మెంట్) ప్రాజెక్టు న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.ఈ విజయానికి విద్యార్థికి మార్గదర్శకత్వం వహించిన గైడ్ టీచర్ ఎం. అనిల్ కుమారి కృషి ఎంతో ఉందని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.హెచ్. రమణం, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల సహకారం అభినందనీయమని తెలిపారు.విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చాటిన లీలా కృష్ణ

-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక - ప్రతిభా జూనియర్ కళాశాలలో ఘన సన్మానం

మాచర్ల టౌన్ నవంబర్ 16 ప్రభాతవార్త: ప్రతిభా జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి గుడిపాల లీలా కృష్ణ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.తాడేపల్లిలోని ప్రో షట్లర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సింగిల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు అర్హత సాధించాడు.ఈ సందర్భంగా ప్రతిభా జూనియర్ కళాశాలలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్,రోటరీ క్లబ్ అధ్యక్షులు పఠాన్ నాగూర్ వలి,కళాశాల ప్రిన్సిపల్ మర్రి వెంకటనారాయణలు లీలా కృష్ణకు మెమెంటో అందజేసి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమన్నారు.లీలా కృష్ణ ఇదే పట్టుదల,కృషితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి తల్లిదండ్రులకు, చదువుతున్న కళాశాలకు, సొంత గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మారేపల్లి లక్ష్మీనారాయణ, డైరెక్టర్ ఆంజనేయ శాస్త్రి,విద్యార్థి తల్లిదండ్రులు,కళాశాల అధ్యాపకులు బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని లీలా కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.




తల్లిని హత్య చేసిన కేసులో కుమారుడు అరెస్టు

రిమాండ్‌కు తరలింపు



ముప్పాళ్ల నవంబర్ 16 ప్రభాత వార్త: మాదల గ్రామంలో తల్లి ఆకుల సీతారామమ్మ (60)ను గొంతు కోసి హత్య చేసిన చిన్న కుమారుడు ఆకుల అక్షయ్ అజయ్ అలియాస్ బాజీ (37)ని సత్తెనపల్లి రూరల్ సీఐ పి. కిరణ్ తన సిబ్బందితో కలిసి నవంబర్ 16న మాదల శివారులో అరెస్ట్ చేశారు. భార్యను కాపురానికి తీసుకురావాలంటూ తల్లిని వేధించడం, కుటుంబ కలహాలే హత్యకు కారణమని పోలీసులు తెలిపారు. నిందితుడిని సత్తెనపల్లి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.




అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు

- ఇబ్బందులుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయండి

- జిల్లా కలెక్టర్ కృతిక

నరసరావుపేట, నవంబర్ 17, ప్రభాతవార్త: పల్నాడు జిల్లాలో నరసరావుపేట మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల తెలిపారు. సోమవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించిన అనంతరం ఆర్డీవో కే. బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బి. రమ్య కీర్తనతో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని యల్లమంద,



జొన్నగడ్డ గ్రామ పంచాతీలతో పాటు నరసరావుపేట మున్సిపాలిటీలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించినట్లు కలెక్టర్ వెల్లడించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు.నామినేషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, చైర్‌పర్సన్ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నరసరావుపేట మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సోమవారంతో ముగిసిందని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రెండో దశ నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎక్కడైనా, ఎవరికైనా నామినేషన్ దాఖలు విషయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన అభ్యర్థులకు తగిన రక్షణ కల్పించడంతో పాటు వారు స్వేచ్ఛగా నామినేషన్ వేసేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కృతిక శుక్ల హామీ ఇచ్చారు.


నరసరావుపేటలో తెదేపా అభ్యర్థుల నామినేషన్ల సందడి

- చైర్మన్ అభ్యర్థిగా రూపేష్ గుప్తా నామినేషన్ దాఖలు - ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ హాజరు

నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : నరసరావుపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమం సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు వివిధ వార్డుల కౌన్సిలర్



అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పసుపు జెండాలు, కండువాలతో భారీగా తరలిరావడంతో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది.మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా తనయుడు రూపేష్ గుప్తా టీడీపీ తరపున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రాము,రూపేష్ గుప్తాతో పాటు ఇతర కౌన్సిలర్ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా గతంలో పట్టణ



అభివృద్ధికి చేసిన కృషిని ప్రస్తావించారు. యువ నాయకుడైన రూపేష్ గుప్తాకు అవకాశం కల్పించడం ద్వారా యువతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.యువత నూతన ఆలోచనలు, సీనియర్ల అనుభవంతో పట్టణంలో మౌలిక వసతుల కల్పన, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ

తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన పత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట,నవంబరు16,ప్రభాతవార్త : మురస తుఫాన్ కారణంగా ఇళ్లు దెబ్బతిని నిరాశ్రయులైన పేద కుటుంబాలకు చిలకలూరిపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు సోమవారం తక్షణ ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరుకులు అందజేశారు.చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలోని 32, 33వ వార్డుల్లో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన 35 జంగాల

35 కుటుంబాలకు రూ. లక్ష నగదు, రూ. 50 వేలు విలువైన నిత్యావసర సరుకుల పంపిణీ..

32, 33 వార్డుల బాధితులకు తక్షణ సాయం

రూ. 50 వేల విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న పత్తిపాటి పుల్లారావుకు బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి. ఈ



కుటుంబాలకు ఎమ్మార్వో కార్యాలయం నుంచి ఈ సహాయాన్ని పంపిణీ చేశారు. ఇందులో భాగంగా ప్రతి కుటుంబానికి రూ. 3,000 నగదుతో పాటు బియ్యం, కందిపప్పు,పామాయిల్, పంచదార, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర వస్తువులను అందించారు. బాధితులందరికీ కలిపి దాదాపు రూ. లక్ష నగదు, కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మోలాలి, 32వ వార్డు కౌన్సిలర్ షేక్ బాజీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), వీఆర్వోలు, స్థానిక వార్డు పెద్దలు షేక్ మోలా బడే, తోట బ్రహ్మ స్వాములు, షేక్ కరీముల్లా, నందం చంద్ర, షేక్ కాలేషా, షేక్ ఫాతిమా, షేక్ బుజ్జి, షేక్ ఖాదర్‌సా తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల జోరు!

- చైర్‌పర్సన్ పదవికి 21 నామినేషన్లు - వార్డు స్థానాలకు 337 నామినేషన్లు

నరసరావుపేట,నవంర్ 17, ప్రభాతవార్త:: పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అభ్యర్థుల సందడి నెలకొంది. వివరాలను మున్సిపల్ కమిషనర్ బి.రమ్య కీర్తన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఆర్డీవో కే బాలకృష్ణ నామినేషన్ల ప్రక్రియను పరిశీలించి కమిషనర్ తో



పాటు అధికారులకు సూనలు చేశారు.మొత్తం 48 వార్డులకు జరుగుతున్న ఎన్నికల్లో వార్డు సభ్యుల స్థానాలతో పాటు చైర్‌పర్సన్ పవికి కూడా భారీగా నామినేషన్లు దాఖయ్యాయి. ఇప్పటివరకు చైర్‌పర్సన్ పదవికి 21 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 337 నామినేషన్లు నమోదయ్యాయి.

చైర్‌పర్సన్ పదవికి 21 నామినేషన్లు

మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి దాఖలైన 21 నామినేషన్లలో బీఎస్పీ నుంచి ఒకటి, కాంగ్రెస్ నుంచి ఒకటి, తెలుగుదేశం పార్టీ నుంచి మూడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి నాలుగు, ఇతర పార్టీల నుంచి రెండు, స్వతంత్ర అభ్యర్థుల నుంచి అత్యధికంగా 10 నామినేషన్లు దాఖయ్యాయి. స్వతంత్ర అభ్యర్థులే అత్యధిక సంఖ్యలో పోటీలో నిలిచేందుకు ఆసక్తి చూపడం విశేషం.

వార్డు స్థానాలకు 337 నామినేషన్లు..

మున్సిపాలిటీలోని 48 వార్డులకు సంబంధించి పార్టీల వారీగా దాఖలైన



నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి 138, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 88, జనసేన పార్టీ నుంచి 33, కాంగ్రెస్ పార్టీ నుంచి 8, భారతీయ జనతా పార్టీ నుంచి 7, బహుజన్ సమాజ్ పార్టీ నుంచి 4, ఇతర పార్టీల నుంచి 4, సీపీఐ నుంచి 3, స్వతంత్ర అభ్యర్థుల నుంచి 52 నామినేషన్లు దాఖలయ్యాయి. సీపీఎం, ఎస్సీపీ నుంచి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు.మొత్తంగా వార్డు సభ్యుల స్థానాలకు 337 నామినేషన్లు నమోదు కాగా, ప్రధాన పార్టీల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా టీడీపీ అత్యధికంగా 138 నామినేషన్లతో ముందంజలో ఉండగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 88 నామినేషన్లతో రెండో స్థానంలో నిలిచింది. జనసేన పార్టీ నుంచి 33 నామినేషన్లు దాఖలయ్యాయి.చైర్‌పర్సన్, వార్డు సభ్యుల స్థానాలకు పెద్ద సంఖ్యలో నామినేషన్లు రావడంతో నరసరావుపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

ఆర్‌సి జెసి ఆ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో యవనస్తులకు అవగాహన సదస్సు

కారంపూడి,నవంబరు16,ప్రభాతవార్త : మండల కేంద్రమైన కారంపూడిలో ఇందిరానగర్ కాలనీ నీళ్ళ ట్యాంకి వద్దా ఉన్న ఏసుక్రీస్తు పునరుద్ధరణ సంఘం చర్చిలో ఆర్ సి జేసి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సోమవారం యవనస్తులకు అవగాహన సదస్సు జరిగింది గుంటూరుకు చెందిన్ద సిస్టర్ సరళ శాంసన్ గారు



యవనస్తులకు కాలానికి అనుగుణంగా రానున్న రోజుల్లో సమాజంలో మార్పు కోసం కృషి చేయాలి అన్నారు చర్చిలో ప్రార్థన చేశారు ఈ కార్యక్రమంలో సిస్టర్ సుచరిత, ఎస్తేర్, శ్రావణి, సరళ శాంసన్, అరుణ, తదితరులు పాల్గొన్నారు

3వ రోజుకు చేరిన గ్రంథాలయ వారోత్సవాలు

నరసరావుపేట టౌన్, నవంబర్ 17 ప్రభాతవార్త: మండలంలోని ఉల్చాపాడు శాఖా గ్రంథాలయం నందు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సోమవారం మూడవ రోజుకు చేరాయి.



ప్రముఖులు అయ్యాంకి వెంకట రమణయ్య, యస్. ఆర్. రంగనాధన్, పాతూరి నాగభూషణం చిత్ర పటాలకు పూల మాలలు వేసి కార్యమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో జడ్పీహెచ్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఎంతోమంది గ్రంథాలయాలకు వచ్చి మంచి మంచి పుస్తకాలు చదివి ఉద్యోగాలు సంపాదించి ఉన్నత స్థానాల్లో నిలిచారన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పరుగు పందెను ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు జి. అనంతలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయ పాఠకులు యస్. సాంబిరెడ్డి , యస్. వెంకట నారాయణరెడ్డి, వై. సత్యనారాయణ రెడ్డి పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వాహకులు కె.వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఘనంగా ఎన్టీఆర్ విగ్రహ స్థాపన కార్యక్రమం

నాదెండ్ల,నవంబరు16,ప్రభాతవార్త : నాదెండ్ల గ్రామంలోని డాక్టర్ కోడెల శివప్రసాద రావు ముఖద్వారం మలుపు వద్ద మాజీ ముఖ్యమంత్రి,నటసామ్రాట్ నందమూరి తారకరామారావు కాంస్య విగ్రహ స్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. గత జులై 1వ తేదీన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ (శంకుస్థాపన) జరగగా నేడు తాజాగా విగ్రహ పీఠం మీద ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని స్థాపన చేశారు. కాగా,8 అడుగుల ఎత్తు ఉన్న ఈ కాంస్య విగ్రహానికి షుమారు 8 లక్షల రూపాయలను వెచ్చించి రావులపాలెంలో తయారు చేయించి గత వారంలో నాదెండ్లకు తరలించారు.



నాదెండ్ల గ్రామ తెలుగుదేశం పార్టీ సౌజన్యంతో జరిగిన ఈ కార్యక్రమానికి నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు నల్లమోతు హరిబాబు సారథ్యం వహించగా పార్టీ గ్రామ అధ్యక్షులు వేములపల్లి బసవయ్య, ఎంపీటీసీ నల్లమోతు శివరాం ప్రసాద్, నీటి సంఘం ఆశ్యక్షులు ఆరె రాము, స్థానిక నాయకులు నల్లమోతు పుల్లారావు, వేములపల్లి వెంకటేశ్వర్లు, వేములపల్లి రామారావు, నెల్లూరి వెంకయ్య, చెన్నుపాటి వెంకట నారాయణ, తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్తీక మాసం తొలి సోమవారం శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు



యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త : కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా మండలంలోని ప్రధాన శివాలయాలు భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో మండలంలోని శివాలయాలన్నీ శివనామస్మరణలు, భక్తుల హరహర మహాదేవ నినాదాలతో మార్మోగాయి.కార్తీక మాసంలో సోమవారానికి విశేష ప్రాధాన్యత ఉండటంతో భక్తులు ఉదయం నుంచే ఆలయాలకు చేరుకుని స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరతో ప్రత్యేక అభిషేకాలు చేసి బిల్వదళాలు, పుష్పాలతో పరమశివుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలు, శివస్తోత్రాల మధ్య ప్రత్యేక అర్చనలు, హారతులు నిర్వహించారు.మహిళలు, యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివదర్శనం చేసుకున్నారు. పలువురు భక్తులు ఆలయ ప్రాంగణాల్లో దీపాలు వెలిగించి కార్తీక దీపారాధనలు నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని పరమశివుడిని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం తొలి సోమవారం కావడంతో సాధారణ రోజులతో పోలిస్తే ఆలయాలకు భక్తుల రాక గణనీయంగా పెరిగింది.ఉదయం నుంచి ఆలయాల్లో కొనసాగిన పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తుల శివనామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. భక్తులు ఎంతో భక్తిప్రపత్తులతో పూజల్లో పాల్గొనడంతో మండలవ్యాప్తంగా కార్తీక మాస తొలి సోమవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

సత్తెనపల్లి రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద స్పృహలేని స్థితిలో పడి ఉన్న గుర్తుతెలియని వ్యక్తి



సత్తెనపల్లి,నవంబరు16,ప్రభాతవార్త : పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న పార్కు సమీపంలో సుమారు 55 సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వ్యక్తి స్పృహలేని స్థితిలో పడి ఉన్నాడు. అతని ఎత్తు సుమారు 5.5 అడుగులు ఉంటుందని పోలీసులు తెలిపారు. సదరు వ్యక్తికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు, వివరాలు తెలియరాలేదు.ఈ వ్యక్తిని గుర్తించిన వారు లేదా అతనికి సంబంధించిన వివరాలు తెలిసిన వారు సత్తెనపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరుతున్నారు.

సీఎం చంద్రబాబును కలిసిన కపలవాయి విజయకుమార్

రొంపిచర్ల, నవంబర్ 17, (ప్రభాతవార్త): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్య క్షుడు కపలవాయి విజయకుమార్ సోవారం మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా నరరావుపేట మున్సిపల్ ఎన్నికలు, చైర్మన్ అభ్యర్థి ఎంపిక తదితర అంశాలపై ముమ్యంత్రితో చర్చించినట్లు విజయకుమార్ తెలిపారు. నరసరావుపేట పట్టణ అభివృద్ధికి తాను, తన



కుటుంబ సభ్యులు ఎన్నో సంత్సరాలుగా కృషి చేస్తున్నామని ముమ్యంత్రి దృష్టికి తీసు కెళ్లినట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ పదవిని పార్టీ తనకే కేటాయిస్తుందని చివరి వరకు ఆశించానని, అయితే అభ్యర్థి ఎంపిక నేపథ్యంలో తనకు జరిగిన నష్టాన్ని, ఇబ్బందులను వివరించినట్లు పేర్కొన్నారు. అభిప్రాయాలను, సమస్యలను ముమ్యంత్రి చంద్రబాబు నాయుడు సావధానంగా విన్నారని, సానుకూలంగా స్పందించారని కపలవాయి విజకుమార్ వెల్లడించారు. తనకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని ముమ్యంత్రి హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

విద్యార్థులకు చిత్రలేఖనం,వక్తృత్వ పోటీలు

చిలకలూరిపేట,నవంబరు16,ప్రభాతవార్త : మురికిపూడి శాఖా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలు



నిర్వహించారు.న్యాయనిర్ణేతలుగా హెచ్.ఎంలు కె.రవి, మురికిపూడి మీనాక్షివ్యవహరించారు. డిజిటల్ గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. 17.11.2026న వ్యాసరచన పోటీలు ఉంటాయని గ్రంథాలయాధికారి స్వర్ణ ఏసుబాబు తెలిపారు.

సీఆర్ క్లబ్బుకు గుర్తింపు తెచ్చిన డాక్టర్ మక్కెన వంశీకృష్ణ

చిలకలూరిపేట,నవంబరు16,ప్రభాతవార్త : మన క్లబ్ సభ్యులు,మన క్లబ్బు టెన్నిస్ విభాగం క్రీడాకారుడు డాక్టర్ మక్కెన వంశీకృష్ణ హైదరాబాద్‌లో రెండురోజుల పాటు జరిగి ఈరోజు ముగిసిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల స్థాయి డాక్టర్స్ టెన్నిస్ పోటీలలో అద్భుతమైన ప్రతిభ చూపి 40 ప్లస్ సింగిల్స్ విభాగంలో ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 130



మందికి పైగా డాక్టర్లు పాల్గొన్నారు. ట్రోఫీని కైవసం చేసుకున్న డాక్టర్ మక్కెన వంశీకృష్ణను క్లబ్ పాలకవర్గం, క్లబ్ టెన్నిస్ క్రీడాకారులు అభినందించారు. వంశీకృష్ణ విజయం మన క్లబ్బుకు గర్వకారణం అని పేర్కొన్నారు.

హోరెత్తిన బాపట్ల పురపోరు

ముగిసిన నామినేషన్ల పర్వం

బాపట్ల,నవంబర్16,ప్రభాతవార్త.ప్రతినిధి: బాపట్ల పురపాలక సంఘం ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ఘట్టం సోమవారంతో అట్టహాసంగా ముగిసింది. ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల పర్వం, ఆఖరి రోజైన నవంబర్ 16న పట్టణంలో మునుపెన్నడూ లేని స్థాయిలో రాజకీయ వేడిని రగిల్చింది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు భారీ ర్యాలీలు, శక్తిప్రదర్శనలతో నామినేషన్ కేంద్రాలకు తరలిరావడంతో బాపట్ల పట్టణం ఎన్నికల రంగును సంతరించుకుంది. చివరి రోజు ఒక్క రోజే ఏకంగా 242 నామినేషన్లు సమర్పించడంతో పోరు ఊపందుకుంది.



చైర్‌పర్సన్ పీఠానికి గట్టి పోటీ..

బాపట్ల మున్సిపాలిటీలోని 44 వార్డులకు గాను చైర్‌పర్సన్ పదవి కోసం మూడు రోజుల వ్యవధిలో మొత్తం 31 నామినేషన్లు నమోదయ్యాయి.చివరి రోజైన సోమవారం ఒక్కరోజే 22 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్టీల వారీగా వివరాలు:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ: 06,భారతీయ జనతా పార్టీ.05.బహుజన్ సమాజ్ పార్టీ: 04.సీపీఐ: 01.కాంగ్రెస్: 01.స్వతంత్రులు : 14 మంది నామినేషన్‌లు దాఖలు చేశారు.

కౌన్సిలర్ స్థానాలకు ముమ్మర పోటీ:

పట్టణంలోని 44 వార్డుల కౌన్సిలర్ స్థానాలకు మొత్తం 316 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజు అభ్యర్థులు అత్యంత ఉత్సాహంగా 220 నామినేషన్లను అందజేశారు.

కౌన్సిలర్ పోరులో వివిధ పార్టీల బలాబలాలు:

వైఎస్సార్‌సీపీ: 128.తెలుగుదేశం పార్టీ.: 83.జనసేన పార్టీ: 27.కాంగ్రెస్: 14.సీపీఐ: 05.బీఎస్పీ: 02.బీజేపీ, సీపీఎం, నవతరం పార్టీ: ఒక్కొక్కటి చొప్పున (1 ప్రతి పార్టీ నుంచి),స్వతంత్ర అభ్యర్థులు: 54 మందితమ నామినేషన్‌లను దాఖలు చేశారు.

మున్సిపల్ కేంద్రాల వద్ద పెరిగిన సందడి

నామినేషన్ల చివరి రోజున ప్రధాన పార్టీల కీలక నాయకులు, కార్యకర్తలు తమ అభ్యర్థులతో కలిసి ఊరేగింపులుగా విచ్చేయడంతో నామినేషన్ కేంద్రాల పరిసరాలు కిటకిటలాడాయి. దాఖలైన నామినేషన్ల వివరాలను సహాయ ఎన్నికల అధికారి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ అధికారికంగా వెల్లడించారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తవ్వడంతో ఇక పరిశీలన, ఉపసంహరణ, ప్రచార పర్వాలపై రాజకీయ పార్టీలు తమ దృష్టిని కేంద్రీకరించాయి.

పేరలి సోమేశ్వర స్వామి ఆలయంలో కోటి సోమవారం ప్రత్యేక పూజలు

కర్లపాలెం,నవంబర్16,ప్రభాతవార్త: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలోని వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన శ్రీ గంగా బాల త్రిపుర సుందరీ దేవి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో కోటి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు విష్ణుభట్ల సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.కోటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునే ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల రాకతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దెందుకూరి భాస్కరరావు, డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, విష్ణుభట్ల భరద్వాజ శర్మ, కంచిభట్ల కొండేయ శర్మ తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో వేడెక్కిన మున్సిపల్ రాజకీయం

చైర్మన్ పీఠం కోసం 19 నామినేషన్లు

బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్త ప్రతినిధి: బాపట్ల పురపాలక సంఘం (మున్సిపాలిటీ) ఎన్నికల నామినేషన్ల పర్వం అత్యంత ఉత్కంఠభరితంగా ముగిసింది. పట్టణ రాజకీయాల్లో ఎంతో ప్రాధాన్యత కలిగిన మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు వివిధ రాజకీయ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు భారీ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 19 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయడంతో పోటీ హోరాహోరీగా మారనుంది.

ప్రధాన రాజకీయ పార్టీలైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ), బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ పార్టీలతో పాటు కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కూడా బరిలో నిలవగా, స్వతంత్ర అభ్యర్థులు సైతం గట్టి పోటీనిచ్చేందుకు సమాయత్తమవుతున్నారు.

రంగంలో ఉన్న అభ్యర్థుల వివరాలు: జంగం దాసు బిఎస్పి.కాగిత సుధీర్ బాబు వైసిపి.అప్పారావు నిమ్మకాయల ఇండిపెండెంట్.జాషువ కొప్పూరి బిఎస్పి.కాగిత సత్యవేదం వైసిపి.గున్నం నాగార్జున ఇండిపెండెంట్, కొచ్చర్ల వినయ్ రాజు ఇండిపెండెంట్, దాసి నాగేశ్వరరావు సిపిఐ.యారం షేకర్ బాబు ఇండిపెండెంట్.పొట్నూరి బాలకృష్ణ ఇండిపెండెంట్ .కంచర్ల స్నేహ ఇండిపెండెంట్..ఇస్క సునీల్ కుమార్ బీజేపీ.సునీల్ కుమార్ పేర్లి ఇండిపెండెంట్. తురుమెళ్ల అమ్మేశ్వరరావు ఇండిపెండెంట్. పాపారావు దేవరపల్లి ఇండిపెండెంట్. చుక్కాకుల సాయి రామ్ ఇండిపెండెంట్,చింత వెస్లీ ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ. ఆరమళ్ళ అరుంధతి రాజు ఇండిపెండెంట్.కత్తి రాజు ఇండిపెండెంట్


పరిశీలన, ఉపసంహరణ లపైనే చూపు:

నామినేషన్ల స్వీకరణ పూర్తి కావడంతో అధికారుల తదుపరి పరిశీలన.అలాగే నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియపై ప్రధాన పార్టీల దృష్టి పడింది. రెబెల్స్, ఇండిపెండెంట్లను బుజ్జగించి బరి నుంచి తప్పించేందుకు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. చివరికి ఎంతమంది పోటీలో ఉంటారనేది ఉపసంహరణ ముగిసిన అనంతరమే స్పష్టత రానుంది.

అట్టహాసంగా చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల ఘట్టం

హాజరైన మంత్రులు అనిగాని, సత్యప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల,నవంబర్16,ప్రభాతవార్త.ప్రతినిధి: బాపట్ల పురపాలక సంఘం ఎన్నికల నామినేషన్ల పర్వం టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఆధ్వర్యంలో సోమవారం కోలాహలంగా సాగింది. పట్టణంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ, నేతల హాజరుతో నామినేషన్ల ప్రక్రియ అత్యంత వైభవంగా, జనసందోహం నడుమ దిగ్విజయంగా ముగిసింది.



స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు నాయకత్వంలో బాపట్లలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ఈ భారీ బైక్ ర్యాలీ సాగింది. పార్టీ జెండాలు చేతబూని, జైకూటమి నినాదాలతో కూటమి శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ప్రధాన రహదారులన్నీ పసుపు, కాషాయ, జనసేన జెండాల మయంగా మారాయి.

అధికారులకు నామినేషన్ పత్రాల సమర్పణ

మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న అనంతరం కూటమి నాయకులు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యప్రసాద్ యాదవ్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక అతిథులుగా హాజరై అభ్యర్థులకు మద్దతు తెలిపారు. బాపట్ల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ఇస్కా సునీల్ తో పాటు పలు వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు ఒకేసారి తమ నామినేషన్లను దాఖలు చేయడంతో కూటమి వర్గాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

ముఖ్య నేతల సమక్షం

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబులతో పాటు కూటమికి చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. నామినేషన్ల పర్వాన్ని చారిత్రాత్మక విజయవంతం చేసిన మంత్రులకు, ఎమ్మెల్యేకు, అభ్యర్థులకు, నాయకులకు, కూటమి కార్యకర్తలకు నామినేషన్ల పర్వం అనంతరం నేతలు ధన్యవాదాలు తెలిపారు.

క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ



రేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో జరిగే కోకో,సాఫ్ట్‌బాల్ పోటీలకు ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారని భట్టి ప్రోలు టిఎంరావు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.కోటేశ్వరమ్మ తెలిపారు. ఈ నెల 13వ తేదీ వినుకొండ లయోలా ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా కోకో సెలక్షన్స్‌లో అండర్ 14 విభాగంలో తమ పాఠశాలకు చెందిన కె.నాగసాయి ఎంపికైనట్లు చెప్పారు. చుండూరులో 15వ తేదీ జరిగిన అండర్ 17 విభాగంలో సాఫ్ట్‌బాల్ సెలక్షన్స్‌లో తమ పాఠశాల విద్యార్థి సిహెచ్.లక్ష్మీకౌశిక్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అమలాపురంలో జరిగే కోకో రాష్ట్రస్థాయి పోటీల్లో నాగసాయి,పులివెందులలో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో లక్ష్మీకౌశిక్ పాల్గొంటారని కోటేశ్వరమ్మ వివరించారు. వివిధ క్రీడల్లో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను టిఎంరావు ఉన్నతపాఠశాల కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, సిహెచ్.శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

బాపట్లలో నామినేషన్ల కోలాహలం

కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి ఇసుక సునీల్ భారీ ర్యాలీ

వైసీపీ అభ్యర్థులతో కోన రఘుపతి నామినేషన్లు

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మరో భారీ ప్రదర్శన

44 వార్డుల్లో అభ్యర్థుల నామినేషన్లతో హోరెత్తిన పట్టణం

బాపట్ల, నవంబర్16, ప్రభాతవార్తప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు బాపట్ల పట్టణం రాజకీయ సందడితో హోరెత్తింది. మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు 44 వార్డుల కౌన్సిలర్ స్థానాలకు వివిధ రాజకీయ వర్గాలకు చెందిన అభ్యర్థులు భారీ ర్యాలీలు, జనసమీకరణల మధ్య నామినేషన్ల దాఖలు చేశారు. కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి ఇసుక సునీల్, వైసీపీ తరఫున కాగిత సుధీర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ



అన్నం సతీష్ ప్రభాకర్ మద్దతుతో బరిలోకి దిగిన పేర్లి సునీల్,అభ్యర్థులు వేర్వేరుగా భారీ ప్రదర్శనలు నిర్వహించి తమ రాజకీయ బలాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. దీంతో పట్టణంలో ఎటుచూసినా రాజకీయ సందడి, కార్యకర్తల నినాదాలు, అభిమానుల కోలాహలం కనిపించాయి.

బాపట్ల మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కూటమి తరఫున బీజేపీకి కేటాయించడంతో చైర్మన్ అభ్యర్థిగా ఇసుక సునీల్ నామినేషన్ దాఖలు



చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మంత్రి సత్యకుమార్ యాదవ్, రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్ తదితర ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించాయి. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ డీజేలు, కార్యకర్తల నినాదాలు, అభిమానుల సందడితో మున్సిపల్ కార్యాలయం వరకు సాగింది. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సునీల్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. అనంతరం ఆయన మున్సిపల్ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కూటమి నాయకులు ఈ ప్రదర్శన ద్వారా పట్టణంలో తమకు ఉన్న ప్రజాబలాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు.

కోన రఘుపతి నేతృత్వంలో వైసీపీ శ్రేణుల సందడి

మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కూడా నామినేషన్ల సందర్భంగా తన బలాన్ని ప్రదర్శించింది. మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి కాగిత సుదీర్ బాబు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో మున్సిపల్ కార్యాలయానికి చేరుకుంది. చైర్మన్ అభ్యర్థితో పాటు 44 వార్డులకు సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. పార్టీ జెండాలు, నినాదాలు, కార్యకర్తల ఉత్సాహంతో ర్యాలీ సాగింది. ఎన్నికల్లో విజయం తమదేనంటూ వైసీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కోన రఘుపతి స్వయంగా శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ అభ్యర్థుల వెంట నిలవడం పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.మాజీ శాసన మండలి సభ్యులు



తమ మద్దతు అభ్యర్థులను బరిలోకి దింపి నామినేషన్లు దాఖలు చేయించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ బాణసంచా, డీజేలు, కార్యకర్తల నినాదాలు, అభిమానుల సందడితో మున్సిపల్ కార్యాలయం వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, అనుచరులతో ర్యాలీ కిక్కిరిసిపోయింది. తమ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అన్నం సతీష్ ప్రభాకర్ ఎన్నికల బరిలో ప్రత్యేకంగా నిలిచారు.

మూడు వర్గాల మధ్య ఆసక్తికర పోటీ:

బాపట్ల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో మూడు వర్గాలు వేర్వేరుగా భారీ ప్రదర్శనలు నిర్వహించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. కూటమి తరఫున ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ నేతృత్వంలో బీజేపీ అభ్యర్థి ఇసుక సునీల్ బలప్రదర్శన చేయగా, వైసీపీ తరఫున కోన రఘుపతి తన పార్టీ శ్రేణులను సమీకరించి నామినేషన్లు వేయించారు. మరోవైపు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ తన అభిమానులు, అనుచరుల అండతో ప్రత్యేకంగా అభ్యర్థులను రంగంలోకి దించి తన రాజకీయ ఉనికిని చాటుకున్నారు.

ఒకే రోజు మూడు వర్గాలకు చెందిన నాయకులు భారీ జనసమీకరణతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకోవడంతో పట్టణంలో సందడి నెలకొంది. ఆయా వర్గాల ర్యాలీల్లో పాల్గొన్న జనసమూహాన్ని చూసి ఎవరికి వారే తమదే పైచేయి అన్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. నామినేషన్ల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పోటాపోటీగా తమ బలాన్ని ప్రదర్శించారు.

ఓటరు తీర్పుపైనే అందరి దృష్టి:

నామినేషన్ల పర్వం ముగియడంతో ఇప్పుడు బాపట్ల మున్సిపల్ ఎన్నికలపై పట్టణ ప్రజల్లో ఆసక్తి మరింత పెరిగింది. భారీ ర్యాలీలు, జనసమీకరణలు, నాయకుల బలప్రదర్శనలు ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించాయి. అయితే ర్యాలీలకు తరలివచ్చిన జనసమూహమే ఓట్లుగా మారుతుందా? నాయకుల అభిమాన బలం అభ్యర్థుల విజయానికి దోహదపడుతుందా? కూటమి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటుందా? వైసీపీ గట్టి పోటీ ఇస్తుందా? మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులు ఎలాంటి ప్రభావం చూపుతారు? అన్న ప్రశ్నలు పట్టణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా చైర్మన్ పీఠం ఎవరికి దక్కుతుంది? 44 వార్డుల్లో ఏ వర్గం ఎక్కువ స్థానాలు కైవసం చేసుకుంటుంది? మూడు వర్గాల మధ్య ఓట్ల చీలిక ఎవరికి లాభిస్తుంది? అన్న అంశాలపై ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నామినేషన్ల సందర్భంగా కనిపించిన జనసందోహం ఒక ఎత్తయితే, పోలింగ్ రోజున ఓటర్లు ఇచ్చే తీర్పు మరో ఎత్తు. అంతిమంగా ఎవరి రాజకీయ బలమెంతో, ఎవరి అభ్యర్థులకు ప్రజాదరణ ఉందో ఓటరు తీర్పుతోనే తేలనుంది.

గ్రంథాలయంలో ముగ్గులు,వాస్యరచన పోటీలు



రేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త: భట్టి ప్రోలులోని మాటూరు రామారావు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో 38 మంది బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా మెడతాటి భవాని వ్యవహరించారు. విజేతలుగా సీనియర్ విభాగంలో ఎ.వైష్ణవి, లిఖిత, టి.నాగ అశ్విని, కె.ప్రణీత, ఎం.శరణ్య, జి.లక్ష్మీప్రసన్న, జూనియర్ విభాగంలో ఎస్.జాహ్నవి, కె.లాస్య నిలిచారు. గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖపాత్ర పోషించిన అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్, పాతూరు నాగభూషణరావుల సేవలను స్మరించుకున్నారు. గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులపై వ్యాసరచన పోటీలను సీనియర్ విభాగం కింద నిర్వహించారు. జూనియర్ విభాగంలో నీతి కథ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్ పర్యవేక్షించగా ఎస్‌బిఆర్ పాఠశాల ఉపాధ్యాయుడు ఆత్మూరి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శిశువుల చర్మ సంరక్షణకు హిమాలయ బేబికేర్ ప్రచారం



విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్త : శిశువుల సున్నితమైన చర్మ సంరక్షణకు హిమాలయ బేబీకేర్ తన ఎక్స్‌ట్రా మాయిశ్చరైజింగ్ బేబీ సోప్‌పై నూతనంగా ప్రారంభించినట్లు హిమాలయ బేబికేర్ డైరెక్టర్ ఎన్.వి. చక్రవర్తి తెలిపారు. స్నానం కేవలం శుభ్రత కోసమే కాకుండా చర్మానికి అవసరమైన తేమను అందించాలని చలికాలంలో శిశువుల చర్మం పొడిబారకుండా ఈ సబ్బును ప్రత్యేకంగా రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది. కలబంద, పాల సుగుణాలతో కూడిన అలోమిల్క్ మాయిశ్చర్ కాంప్లెక్స్ సున్నితమైన చర్మానికి తేమను అందిస్తుందన్నారు.

రేపల్లె అభివృద్ధికి అందరి సహకారం అవసరం

మున్సిపల్ చైర్‌పర్సన్ అవర్ణ

రేపల్లె, నవంబరు 16, ప్రభాతవార్త: రేపల్లె పురపాలక సంఘం అభివృద్ధికి అందరి సహకారం అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ కుర్రా అవర్ణ స్పష్టం చేశారు. స్థానిక ఉప్పూడి రోడ్‌లోని శ్రీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య సర్వ సభ్య సమావేశం,కార్తీక వనసమారాధన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి



విశేష పూజ, మహాశివునికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అవర్ణ మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజిక వర్గం మంచి కార్యక్రమాలను నిర్వహించడం విశేషమన్నారు. సమాజంలోని ప్రజలు సన్మార్గంలో కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్తీక మాసంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుందని చెప్పారు. కార్తీకమాసంలోని పూజా కార్యక్రమాల నిర్వహణలో బ్రాహ్మణుల పాత్ర అత్యంత కీలకమైనదని అవర్ణ ప్రశంసించారు. 15వ వార్డు కౌన్సిలర్ కొండవీటి అగస్త్య శాస్త్రికి అందరి అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని చెప్పారు. దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్యకు అవసరమైన సహకారాన్ని అందజేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ అగస్త్య శాస్త్రి,రిటైర్డ్ ఎండోమెంట్ అధికారి దీవి అప్పలాచార్యులు, రిటైర్డ్ విఆర్వో వడ్లమూడి పార్థసారథిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దత్తాత్రేయ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు తోటచర్ల రామకృష్ణ,పిబిఎన్ శర్మ, కోశాధికారి విజయసారధి,గౌరవాధ్యక్షులు ప్రభల సుబ్రహ్మణ్యం, సి.వి.మోహన్‌రావు,గౌరవ సలహాదారు రావూరి ఆంజనేయులు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సంఘంలో దాసరివారివీధిని

చుట్టుముట్టిన సమస్యలు

రేపల్లె-ప్రభాతవార్త

పురపాలక సంఘంలోని 30వ వార్డు దాసరివారివీధిలో కొంతవరకే మురుగునీటి సైడు కాల్వ నిర్మాణం చేపట్టినందున ఎగువ ప్రాంతంలో నివసించే ప్రజలు మురుగునీటి పారుదల సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ వీధిలో 30 కుటుంబాలు నివసిస్తున్నాయి.

రహదారి పొడవునా అధునాతన మురుగునీటి సైడు కాల్వ ఏర్పాటు చేసి ఉంటే మురుగునీటి పారుదల సమస్య ఏర్పడేది కాదని ప్రజలు ఆవేదన



వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో మార్జిన్లు ఆక్రమణలకు గురయ్యాయి. రహదారిలోనే వాహనాలను పారి ్కంగ్ చేయడం వలన పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మురుగునీటి సైడు కాల్వ నిర్మాణం కారణంగా మంచినీటి సరఫరా పారుదలకు వారం రోజులుగా ఆటంకం ఏర్పడిందని దాసరివారిపాలెం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రహదారిపైనే పైపులను గుట్టగా పోశారు. మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని, దాసరివారివీధిలో పూర్తిస్థాయిలో మురుగునీటి సైడు కాల్వలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ అధికారులు తమ సమస్యలను గుర్తించి పరిష్కార మార్గం చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇరుకుగా అంతర్గత రహదారులు...

పట్టణంలోని ప్రధాన రహదారుల అభివృద్ధి జరుగుతున్నా అంతర్గత రహదారుల అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాల్సి ఉంది. రహదారుల వెంటే మంచినీటి సరఫరా పైపులైన్లు,మురుగునీటి కాల్వలు ఏళ్ళతరబడి కొనసాగుతున్నాయి. పైపు లీకుల కారణంగా మంచినీరు కలుషితమయ్యే ప్రమాదాన్ని ప్రజలు గుర్తుచేస్తున్నారు. మురుగునీటి కాల్వల్లో పూడికలు పేరుకుపోతున్నాయి. పూడికలను ఎప్పటికప్పుడు తొలగించని కారణంగా దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు,ఈగలు ఇష్టారాజ్యంగా సంచరిస్తున్నాయి. అనారోగ్య పరిస్థితులకు కారణమవుతున్నాయి. తాలూకా కార్యాలయాల ప్రాంతం,ఆర్టీసీ బస్టాండ్ నుండి చంద్రమౌళి ఉద్యానవనం మలుపు రహదారి వరకు,బహిరంగ ప్రదేశాల్లో మూత్ర విసర్జన కారణంగా దుర్వాసన వెదజల్లుతుంటే పాదచారులు ముక్కులో శ్వాస బిగబట్టి ముందుకు నడవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఆయాసంతో బాధపడేవారి పరిస్థితి అయితే వర్ణనాతీతం.

బహిరంగ మూత్ర విసర్జనను అరికట్టి అందుకు కారణమవుతున్న వారి వద్ద నుండి జరిమానా వసూలు చేసే విధానాన్ని అమలు చేయాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై



ఉంది. పురపాలక సంఘంలోని టాయిలెట్స్‌ను మాత్రమే వినియోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. పట్టణంలో చెత్తాచెదారం కనిపించకుండా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అపరిశుభ్రమైన వాతావరణం వలన వ్యాధులు విజృంభిస్తాయోమోననే ఆందోళనలో ప్రజలు ఉన్నారు. అంతర్గత రహదారులు ఇరుకుగా మారటానికి ఆక్రమణలు కారణమవుతున్నాయి. రేపల్లె పట్టణం 36 వార్డులకు విస్తరించిన నేపథ్యంలో అంతర్గత రహదారులను విశాలంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు,పాలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలు గుర్తుచేస్తున్నారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు.

చెవి ముక్కు గొంతు దంతాల సమస్యలపై అవగాహన కలిగి ఉండాలి

గుంటూరు కల్చరల్,నవంబర్ 16,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో దంత మరియు చెవి,ముక్కు,గొంతు సమస్యలపై ఆరోగ్యసభ నిర్వహించారు.ఆరోగ్యసభకు ప్రధానవక్తలుగా డాక్టర్ కొండా ప్రత్యూష,డాక్టర్ చలమలశెట్టి నీలిమలు పాల్గొన్నారు.సభలో తొలుత డాక్టర్ కొండా ప్రత్యూష దంత సమస్యల గురించి మాట్లాడుతూ దంత ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.దంతాలు ఆరోగ్యంగా ఉంటే అనేక ఇతర అనారోగ్య సమస్యలు దరిచేరవన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒకసారి పళ్ళు క్లీనింగ్ చేయించుకోవడం,నెలకు ఒకసారి బ్రష్ మార్చడం మంచిదన్నారు.చెవి,ముక్కు,గొంతు వైద్య నిపుణులు డాక్టర్ చలమలశెట్టి నీలిమ మాట్లాడుతూ బయట చెవి,మధ్యచెవి,లోపలి చెవి,అని మూడు భాగాలుగా ఉంటాయని,బయట చెవిలో దుమ్ము

పత్రికా స్వేచ్ఛే ప్రజాస్వామ్యానికి ప్రాణం

జర్నలిస్టు కలం ఎప్పుడూ నిజం వైపే ఉండాలి!

-పాత్రికేయ రంగానికి దిశానిర్దేశం చేసిన విశ్రాంత ఐఐఎస్ అధికారి డాక్టర్ గుత్తికొండ కొండలరావు!

-ప్రకటనల ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రజల గొంతుకగా మీడియా నిలవాలి!

-వేగం కంటే నిజం ముఖ్యం.. సంచలనం కంటే వాస్తవం ముఖ్యం!

గుంటూరు, నవంబర్ 16, ప్రభాతవార్త : పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని, జర్నలిస్టుల కలం ఎప్పుడూ నిజం వైపు, వారి గొంతు ఎప్పుడూ ప్రజల వైపు ఉండాలని విశ్రాంత ఐఐఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ దూరదర్శన్ వార్తా విభాగ మాజీ అధిపతి, కృష్ణా విశ్వవిద్యాలయ పాఠ్యప్రణాళికా మండలి



అధ్యక్షులు డాక్టర్ గుత్తికొండ కొండలరావు (డాక్టర్ జి.కె. రావు) స్పష్టం చేశారు. మారుతున్న మీడియా పరిస్థితుల్లో పాత్రికేయులు వృత్తి విలువలను కాపాడుకుంటూ, సమాజానికి సరైన దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యతను విస్మరించకూడదని పిలుపునిచ్చారు.

జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం మంగళగిరి ప్రెస్ క్లబ్, రాజారత్నం ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో రచయిత, సీనియర్ జర్నలిస్ట్, కాలమిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన 'జర్నలిజం-జర్నలిస్టులు (జర్నలిస్టుల హ్యాండ్‌బుక్)' మూడవ భాగం పుస్తకావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ గుత్తికొండ కొండలరావు పాత్రికేయ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు, జర్నలిస్టుల బాధ్యతలు, తెలుగు జర్నలిజం భవిష్యత్తుపై విలువైన సూచనలు చేశారు. పత్రికలు, ప్రసార మాధ్యమాలు స్వేచ్ఛగా పనిచేసినప్పుడే ప్రజల సమస్యలు ప్రభుత్వాల దృష్టికి చేరుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలవడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, పాలకుల విధానాలను విశ్లేషించడం, ప్రభుత్వాల బాధ్యతలను ప్రశ్నించడం మీడియా ప్రధాన కర్తవ్యాలని వివరించారు. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పిలవబడే మీడియా తన ప్రాథమిక బాధ్యతను ఎట్టి పరిస్థితుల్లోనూ విస్మరించకూడదన్నారు.

ప్రస్తుత మీడియా పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఫేక్ న్యూస్, రాజకీయ ఒత్తిళ్లు, ఆర్థిక ప్రయోజనాల ప్రభావం పాత్రికేయ రంగానికి సవాలుగా మారుతున్నాయని అన్నారు. వార్తను ముందుగా అందించాలనే పోటీలో వాస్తవాలను విస్మరించకూడదని, వేగం కంటే నిజం, సంచలనం కంటే వాస్తవం ముఖ్యమని హితవు పలికారు. జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా నైతిక విలువలు, వృత్తి నిబద్ధతతో పనిచేయాలని సూచించారు.

కలం ఒక సమాజాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధమని, ఆ కలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించినప్పుడే జర్నలిజానికి నిజమైన గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. తెలుగు జర్నలిజం ప్రస్తుతం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని, దాని విలువలు, విశ్వసనీయతను కాపాడుకోవడం ప్రతి పాత్రికేయుడి బాధ్యతని స్పష్టం చేశారు.

మరో విశిష్ట అతిథి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూని

బియిడి వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు16, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో బియిడి కోర్సు వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షల షెడ్యూల్‌ను ఎట్టకేలకు విడుదల చేశారు. మే నెలలో పరీక్షలకు నోటిఫికేషన్ ఇచ్చిన సిఇ కార్యాలయం జూలైలో పరీక్షలు నిర్వహించనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. ఆ తరువాత వాటిని పట్టించుకోలేదు. తాజాగా వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం వన్‌టైం ఆపర్చునిటీ పరీక్షల నిర్వహణ చేపట్టకపోవడంతో విద్యార్థులు అనేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నష్టపోతారని ఆరోపించింది. వెంటనే పరీక్షలు నిర్వహించకపోతే ఉధ్యమిస్తామని డిమాండ్ చేయడంతో వర్సిటీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం వర్సిటీ అధ్యక్షుడు డా. పంతగాని రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్సిటీ యంత్రాంగం నిద్రావస్థలో ఉందని ఎద్దేవా చేశారు. కాగా గత నెల 6వ తేదీన వీసి గంగాధరరావు వన్‌టైం పరీక్షలు నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినా కూడా సిఇ కార్యాలయం ఎందుకు చర్యలు తీసుకోలేదో పత్రికాముఖంగా తెలియజేయా లన్నారు. తాజాగా డిసెంబరు 9వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహిస్తామని, గుంటూరు జిల్లా వారికి హిందూ కళాశాలలో, ప్రకాశం జిల్లా వారికి నర్సరావుపేట ఇంటిగ్రేటెడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయని సిఇ ఏ.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అయితే విద్యార్థులు నష్టపోయాక పరీక్షలు నిర్వహించి ఫలితం ఏముంటుందని డాక్టర్ పంతగాని రమేష్ ఆరోపించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు

వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం జస్విత్ క్రయో టెక్నాలజీస్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 65మంది పాల్గొన్నారు. వీరిలో ఎంపికైన వారికి ముందుగా స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్ అందించి ఆ తరువాత ఏడాది రూ.3 లక్షల ప్యాకేజీతో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీగా నియమించడం జరుగుతుందని వర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి.తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. జస్విత్ క్రయోలో డ్రోజనిక్ ఇంజనీరింగ్ సర్వీసెస్ డిజైనింగ్‌పై వర్క్ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జస్విత్ క్రయో నుంచి ఎండి అండ్ చైర్మన్ ఎన్.వినోద్‌కుమార్, హెచ్ఆర్ కుర్ర సాయితేజ, ఇన్‌స్ట్రూమెంటేషన్ ఇంజనీర్ పి.చినవెంకటేశ్వర్లు, ఆర్‌అండ్ డి ఇంజనీర్ కె.సుధా పూర్ణిమా తదితరులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి,మెకానికల్ హెచ్ఓడి డాక్టర్ బి.పూర్ణచంద్ర శేఖర్, ఎలక్ట్రికల్ హెచ్ఓడి డాక్టర్ రవికుమార్, డాక్టర్ రవిచంద్ర, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గి ఎంపీపీ పీఠంపై బిగ్ ట్విస్ట్

- రేసులో ముగ్గురు కూటమి మహిళలు - తెరపైకి జనసేన?

దుర్గి, నవంబర్ 16, ప్రభాతవార్త : పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ పరిధిలోని దుర్గి మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) పీఠం ఎవరిని వరిస్తుందనే అంశంపై స్థానిక రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మండలంలోని మొత్తం 14 ఎంపీటీసీ స్థానాల్లో కూటమి నేతలు సమన్వయంతో, కలిసికట్టుగా పనిచేయడంతో అద్భుత విజయం సాధించారు. ఇందులో 11 స్థానాల్లో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అభ్యర్థులు, 3 స్థానాల్లో జనసేన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కూటమి పూర్తిస్థాయి మెజారిటీ సాధించడంతో ఎంపీపీ పీఠం కూటమి కైవసం కావడం ఖాయమైంది.రేసులో ముగ్గురు మహిళా ఎంపీటీసీలు:ప్రస్తుతం దుర్గి ఎంపీపీ పదవి కోసం కూటమి నుంచి గెలిచిన ముగ్గురు మహిళా ఎంపీటీసీలు ప్రధానంగా పోటీ పడుతున్నారు. ఎవరికి వారు తమ వంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ అధిష్టానం ఆశీస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. రేసులో ముందంజలో ఉన్నవారు:.. గాలి పద్మ (కోలగట్ల గ్రామం).. పులి హరిప్రియ (అడిగోప్పల 2).. యాగంటి నాగలక్ష్మి (అడిగోప్పల 1)ఈ ముగ్గురు నేతలు స్థానికంగా బలమైన క్యాడర్ కలిగి ఉండటం, పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించడంతో ఎంపీపీ పదవి తమకంటే తమకే దక్కుతుందనే ధీమాతో ఉన్నారు.







జనసేనకు కేటాయించే ఆలోచనలో అధిష్టానం?

ఇదిలా ఉండగా, దుర్గి ఎంపీపీ ఎన్నిక విషయంలో ఒక కీలకమైన, ఆసక్తికరమైన మలుపు చోటుచేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా కూటమి పొత్తులో భాగంగా ఆరు మండలాల ఎంపీపీ పదవులను జనసేన పార్టీ కార్యకర్తలకు కేటాయించాలని రాష్ట్ర అధిష్టానం యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా పల్నాడు జిల్లాలోని దుర్గి ఎంపీపీ స్థానాన్ని కూడా జనసేనకు ఇచ్చే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

వేడెక్కిన మండల రాజకీయం..

ఒకవైపు మండలంలో 11 స్థానాలతో అత్యధిక మెజారిటీ సాధించిన టీడీపీ నేతలు, ముఖ్యంగా ముగ్గురు మహిళా ఎంపీటీసీలు ఈ పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు రాష్ట్ర స్థాయి పొత్తు సమీకరణాల్లో భాగంగా 3 స్థానాలు గెలిచిన జనసేనకు ఈ పీఠం దక్కవచ్చన్న వార్తలతో ఇరు పార్టీల శ్రేణుల్లో ఉత్కంఠ రెట్టింపైంది.అధిష్టానం తీసుకునే తుది నిర్ణయం స్థానిక టీడీపీ మహిళా నేతలకు అనుకూలంగా ఉంటుందా, లేక జనసేనకు అవకాశం కల్పిస్తారా అనేది వేచి చూడాలి. ఈ పరిణామాలతో దుర్గి మండల రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది.

నగరంలో ఈఆటోల ద్వారా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలి

నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 16 (ప్రభాత వార్త): గుంటూరు నగరంలో ఈఆటోల ద్వారా నూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ జరగాలని, ప్రతి ఆటోకి రూట్ మ్యాప్ అంటించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ శ్యామల నగర్, భాగ్య నగర్, కృష్ణ నగర్, శ్రీనగర్, కాకుమానువారితోట తదితర ప్రాంతాల్లో పారిశుధ్య, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ చేసేలా ఈఆటోలకు కేటాయించిన ప్రాంతాల్లో పక్కాగా పర్యవేక్షణ చేయడానికి సిబ్బందికి విధులు కేటాయించాలని ఆదేశించారు. నగరంలో గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండడానికి వీలు లేదని, కమర్షియల్, వీధి వ్యాపారులు ఎవరైనా రోడ్ల మీద, డ్రైన్లలో వ్యర్థాలు వేస్తే వారిపై భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించాలని స్పష్టం చేశారు. తుఫాన నేపథ్యంలో డ్రైన్లలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు నిల్వకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో నూతన సిసి రోడ్ల నిర్మాణాలను తనిఖీ చేసి, పనుల్లో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తప్పవని, ప్రతి పనికి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ ఏజన్సీ నుండి సర్టిఫికెట్ తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి ఏఈ, కార్యదర్శి తమ పరిధిలో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, శ్యాంపిల్స్ తీసి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. సదరు రిపోర్ట్ ని తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేసి ఉంచాలని ఆదేశించారు. త్రాగునీటి పైప్ లైన్ల లీకులు, రోడ్లకు ప్యాచ్ వర్క్ లను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్ఈ ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, ఈఈ విష్ణు వర్ధన్, డిఈఈలు వెంకట రమణ, చైతన్య, ఎస్ఎస్ లు సోమశేఖర్, సాంబయ్య, ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలి

ఫిర్యాదులు తిరిగి పునరావృతమైతే చర్యలు తప్పవు : నగర కమిషనర్ కె.మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, నవంబర్ 16, ప్రభాతవార్త : గుంటూరు నగరపాలక సంస్థ పిజిఆర్ఎస్ కు ప్రజల నుండి అందే ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించి, అవి మరలా పునరావృతం కాకుండా శాశ్వత



పరిష్కారం చూపాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధిపతులను ఆదేశించారు. సోమవారం జిఎంసి కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన ఖిప్రజా సమస్యల పరిష్కార వేదిక్ష కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను నేరుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కార పురోగతిపై విభాగాధిపతులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కేవలం ఆన్‌లైన్ రికార్డుల్లో అర్జీలను పరిష్కరించినట్లు చూపడం సరికాదని, క్షేత్రస్థాయిలో దరఖాస్తుదారులు సంతృప్తి చెందేలా పనులు జరగాలని ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ సమస్యలు, త్రాగునీటి సరఫరా, వీధి దీపాల వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఫిర్యాదుల పై తక్షణ స్పందన ఉండాలన్నారు. అర్జీల్లో ఏదైనా సమస్య పరిష్కారానికి సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి వివరించి, ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కారం చూపని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్ ద్వారా 26 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 10, ఇంజినీరింగ్ విభాగం 7, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 5, ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఐ. కిషోర్, డి.సిలు బి. శ్రీనివాసరావు, సాంబశివరావు, సి.హెచ్ శ్రీనివాస్, ఎస్ఈ జి.వెంకటేశ్వరరావు, సిపి రాంబాబు, ఈఈలు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో కిట్స్ అక్షర్ విద్యార్థి ప్రతిభ

జేఎన్‌టీయూకేజట్టులో స్థానం

ప్రత్తిపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త: ప్రత్తిపాడు మండలం, యనమదల గ్రామ పరిధిలో ఉన్న కిట్స్ అక్షర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ - 2026 బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రతిభ కనబర్చి మూడవ స్థానంలో నిలిచారని కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ మాట్లాడుతూ..ఎన్టీఆర్ జిల్లా గుడివాడ పరిధిలోని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 14, 15 తేదీలలో నిర్వహించిన జేఎన్‌టీయూకే సెంట్రల్ జోన్ - 2026 బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో తమ కళాశాలలో బీటెక్ ఐటి విభాగం మూడవ సంవత్సరం చదువుతున్న పి. కిరణ్ కుమార్ అత్యుత్తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించి జేఎన్‌టీయూకే బాల్ బ్యాడ్మింటన్ జట్టుకు ఎంపికవటం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ జట్టు 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొంతుందని తెలియజేశారు. ఈ పోటీలు చెన్నైలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థి పి. కిరణ్ కుమార్‌ను కళాశాల చైర్మన్ డా. కోయ సుబ్బారావు యూనివర్సిటీ స్థాయిలో కూడా ప్రతిభ కనపరిచి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డా.కల్లూరి రామకోటయ్య, ఫిజికల్ డైరెక్టర్ చెన్నుబోయిన విశ్వనాధ్ సాయి, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ

గుంటూరు విద్య నవంబర్ 16 ప్రభాతవార్త : నర్సాపురం పార్లమెంట్ పరిధిలోని తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ కార్యాచరణపై తెలుగుదేశం పార్టీ తాడేపల్లిగూడెం అసెంబ్లీ ఇన్‌చార్జి వలవల బాబ్జీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో గౌరవ రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ , గౌరవ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, నర్సాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , తెలుగుదేశం పార్టీ నర్సాపురం పార్లమెంట్ అధ్యక్షులు మంతెన రామరాజు తో కలిసి పాల్గొనడం జరిగింది.



ప్రాణహాని లేదు కస్టడీ అవసరం లేదు : ఎమ్మెల్సీ అప్పిరెడ్డి తరపున న్యాయవాదులు

గుంటూరు లీగల్, నవంబర్ 16, ప్రభాతవార్త: వైసిపి ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రాణానికి ఎటువంటి హాని లేదని, అవసరమైతే ఆయన నుండి అఫిడవిట్ కూడా ఇస్తామని ఆయన తరపున న్యాయవాదులు కోర్టుకు వివరించారు. ఎంపిటిసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను ఎన్నికల సిబ్బంది, పోలీసులు వెంగళయపాలెం నుంచి స్ట్రాంగ్ రూమ్ కు తరలిస్తుండగా నల్లపాడు వద్ద అప్పిరెడ్డి, ఆయన అనుచరులు బాక్సులు లాక్కుని రోడ్డుపై ధర్నాకు దిగారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి, అప్పిరెడ్డిని అరెస్టు చేసిన విషయం విదితమే. గుంటూరు జిల్లా జైలు నుండి అప్పిరెడ్డిని వేరే జైలుకు బదిలీ చేయాలని సూపరింటెండెంట్, కస్టడీని కోరుతూ పోలీసులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రెండింటిపై సోమవారం గుంటూరు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ కోర్ట్ న్యాయమూర్తి ఎం.జగదీశ్వరి ఎదుట వాదనలు జరిగాయి. అప్పిరెడ్డికి ఎటువంటి ప్రాణహానిలేదని, ఆరోగ్య కారణాలరీత్యా గుంటూరు జైల్లోనే ఉంచాలని, కస్టడీకి ఇచ్చేంత పెద్ద నేరం కూడా ఏమీ లేదని అప్పిరెడ్డి తరపున న్యాయవాదులు పేర్కొన్నారు. ఇంటి భోజనం విషయంలో కూడా కోర్టు ఉత్తర్వులు జైలు అధికారులు సరిగా అమలు పరచడం లేదని న్యాయవాదులు కోర్టుకు తెలియజేశారు. భద్రత, సౌకర్యాల విషయమై జైలు సూపరింటెండెంట్ ను మంగళవారం కోర్టుకు హాజరు కావాల్సిందిగా ఆదేశిస్తూ ఉత్తర్వులుకై జగదీశ్వరి కేసును వాయిదా వేశారు.

పోలింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన శిక్షణ

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), నవంబర్ 16, ప్రభాతవార్త : భారత ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను అనుసరించి ఎన్నికల సమయంలో సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మండల ఎన్నికల ప్రత్యేక అధికారి ద్వామా పిడి వి.శంకర్ సూచించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో సోమవారం ఎన్నికల



సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎన్నికల ప్రత్యేక అధికారి శంకర్ హాజరై మాట్లాడుతూ..ఎన్నికల సమర్థవంత నిర్వహణపై సెక్టోరల్ అధికారులు, బూత్ స్థాయి అధికారులు, సూపర్ వైజర్లు అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. రెండోవ సాధారణ ఎన్నికలు నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం నిబంధనల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లలో ఎక్కడైనా లోపాలు ఉంటే సరిచేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటులో లోపాలు ఉండరాదన్నారు. ఎంసీసీ, కంట్రోల్ రూమ్ సిబ్బంది, బీఎల్‌వోలు చేపట్టాల్సిన చర్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజు ఓటర్లను గుర్తించడంతో పాటు ఓటర్ స్లిప్పులను ఇంటింటికి పంపిణీ చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై సెక్టోరల్ అధికారులను సమన్వయం చేసుకొని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ థర్డ్ ఫేస్ పంచాయితీ సర్పంచ్ ల ఎన్నికలు మన మండలంలో డిసెంబర్ రెండవ తేదీన నిర్వహిస్తారని తెలిపారు. పంచాయితీ ఎన్నికల్లో సర్పంచ్ లకు గులాబీ, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లు వినియోగించాలని తెలియజేశారు. బ్యాలెట్ పై అభ్యర్థుల పేరుకు బదులు క్రమ సంఖ్య, గుర్తు మాత్రమే ఉంటాయన్నారు. నామినేషన్ల విత్డ్రా గడువు ముగిశాక అభ్యర్థుల పేర్లు ఆధారంగా తెలుగు అక్షరమాల క్రమంలో గుర్తులు ఇస్తారని వివరించారు. అభ్యర్థుల పేర్లు, క్రమసంఖ్య, గుర్తులు ఉన్న జాబితాను ఆయా పోలింగ్ కేంద్రాల్లో ప్రదర్శించాలని చెప్పారు. ఓటరు ఎడమచేతి చూపుడువేలు పై భాగములో సిరాతో గుర్తుపట్టాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎలీషాబాబు, ఎంఈఓ సత్యనారాయణమూర్తి, పిఓలు, ఎంసీసీ, బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రమదోపిడి పై వ్యతిరేక ఉద్యమం

- పెట్టుబడిదారులకో న్యాయం కార్మికులకో న్యాయమా - డిసెంబర్ 1న ఛలో ఢిల్లీకి పిలుపు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు16, ప్రభాతవార్త: విశ్వవిద్యాయాల్లో విధులు నిర్వహిస్తున్న పర్మినెంట్ కాని ఉద్యోగుల శ్రమ దోపిడీకి గురౌతోందని కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కుల్నీ రద్దు చేసేందుకే లేబర్ కోడ్స్ తెచ్చారని వాటిని వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఐక్యంగా



ఉండాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వర్సిటీలోని వికాస భవన్‌లో ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన లేబర్ కోడ్స్- విశ్వవిద్యాయాల ఉద్యోగులపై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు యూనియన్ కార్యదర్శి కె.భానుప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం విద్యారంగంలో చేసిన మార్పులన్నీ పాలకవర్గాల ప్రయోజనాల కోసమే అన్నారు. 1966 లో వేసిన కోఠారి కమీషన్ సిపార్సులను ఇప్పటికీ అమలుచేయకపోవడం బాధాకరమన్నారు. ఎన్ఇపి వల్ల అందరికీ విద్య అందదని పేర్కొన్నారు. వర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, క్యాజుజువల్, కంటింజెంట్ పేరుతో ఉద్యోగులు, కార్మికులను తీసుకుని వారికి ఎలాంటి హక్కులు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. సివిటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వసంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా తాత్కాలిక ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్‌డిఏ ప్రభుత్వం జాతీయ కనీస వేతనం రోజుకు రూ.178 అమలు చేస్తేచాలని చెప్పడం, పని గంటలను 8నుంచి 13వరకు పెంచడం, మహిళలతో రాత్రిపూట పనిచేయించుకోవచ్చనే లేబర్ కోడ్స్ చెప్తున్నాయనివాటికి వ్యతిరేకంగా డిసెంబరు 1న ఛలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సివిటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నత విద్య ప్రవేటీకరణ జరిగితే సంతలో సరుకులాగా విద్యను కొనుక్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపి సీఎం పెట్టుబడి దారులకు రక్షణ చట్టం తెస్తామని పేర్కొన్నారని మరి కార్మికుల రక్షణకు ఎందురు చట్టం అమలుచేయరని ప్రశ్నించారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.కోటేశ్వరరావు, సివిటియు జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు, ఎన్‌జిరంగా అగ్రి వర్సిటీ ట్రైం స్కేల్‌వర్కర్స్ యూనియన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీనందేశ్వరరావు, నాయకులు వద్దులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్

శాఖ గ్రంథాలయంలో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త : 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం మంగళగిరి శాఖ గ్రంథాలయంలో



గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకునే కార్యక్రమం, విద్యార్థిని విద్యార్థులకు వక్తృత్వం పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వి. సుబ్బరత్నమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో గ్రంథాలయ ఉద్యమ అభివృద్ధికి విశేష కృషి చేసి, గ్రంథాలయ వ్యవస్థ బలోపేతానికి తమ జీవితాలను అంకితం చేసిన ప్రముఖ గ్రంథాలయ ఉద్యమకారుల సేవలను స్మరించుకున్నారు.ముఖ్యంగా గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిన శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య , గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, నాగభూషణం వంటి మహనీయుల సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.గ్రంథాలయాలు కేవలం పుస్తకాలు చదివే ప్రదేశాలు మాత్రమే కాకుండా, విజ్ఞాన వికాసానికి, సామాజిక చైతన్యానికి, విద్యాభివృద్ధికి కేంద్రాలుగా నిలుస్తాయని, గ్రంథాలయ ఉద్యమకారుల ఆశయాలను నేటి తరానికి తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమంలో వివరించారు.ఈ కార్యక్రమంలో అరవింద పాఠశాల కరస్పాండెంట్ బి. ఇంద్రాణి, నిర్వేత డీఎస్. కె. శర్మ , శ్రీమతి పి. ఉష , పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల పై ఎస్ఆర్ఎం విద్యార్థుల క్షేత్రస్థాయి అధ్యయనం

- మార్కాపురం జిల్లాలో రెండు రోజుల పర్యటనలు - గిరిజనులు, వలస కూలీల జీవన పరిస్థితులపై సమగ్ర సర్వే

మంగళగిరి, నవంబరు 16, ప్రభాతవార్త : సమాజంలోని వివిధ వర్గాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, సమస్యల పట్ల అవగాహన, పరిష్కారాలను అన్వేషించే నైపుణ్యాలు పెంపొందుతాయని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ భావిస్తోంది. ఈ లక్ష్యంతో విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఎస్ఆర్ఎం యూనివర్సిటీలోని పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన 35 మంది ఎంబీఏ విద్యార్థులు ఇటీవల మార్కాపురం జిల్లాలోని పలు గ్రామాల్లో రెండు రోజుల పాటు క్షేత్రస్థాయి పర్యటనలు నిర్వహించారు. స్థానిక స్వచ్ఛంద సంస్థ సార్డ్స్ (శీతిశిదీశీ) సహకారంతో చేపట్టిన ఈ పర్యటనల్లో విద్యార్థులు గ్రామీణ ప్రజలు, గిరిజనులు, బలహీన వర్గాల ప్రజలతో మమేకమై వారి జీవన పరిస్థితులు, సామాజిక, ఆర్థిక అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర అధ్యయనం చేశారు.ఈ నెల 12న వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాలైన సుంకేసుల పునరావాస కాలనీ, తోకపల్లి గ్రామాలను విద్యార్థుల బృందం సందర్శించింది. ప్రాజెక్టు కారణంగా పునరావాసం పొందిన కుటుంబాలకు ప్రభుత్వం కల్పించిన నదుపాయాలు, పరిహారం, పునరావాసం అనంతరం వారు ఎదుర్కొంటున్న సమస్యలు, జీవనోపాధి పరిస్థితులపై వివరాలు సేకరించింది. అనంతరం పెద్దారవీడు మండలంలోని గురిజేవల్లి, వీరభద్రాపురం, వెంకటాద్రిపాలెం గ్రామాల్లో పర్యటించి అక్కడి ప్రజలతో సమావేశమైంది.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు అనుసరిస్తున్న వ్యవసాయ పద్ధతులు, పంటల ద్వారా లభిస్తున్న వార్షిక ఆదాయం, కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, స్వయం ఉపాధి అవకాశాలు, కుటుంబ అవసరాలు వంటి అంశాలపై విద్యార్థులు సమాచారాన్ని సేకరించారు. ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్య సదుపాయాలు, ఆరోగ్య పరిస్థితులు, గ్రామీణ మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేశారు.అలాగే నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడేలను సందర్శించి గిరిజన కుటుంబాల జీవన విధానాలను పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఇబ్బందులు, బాల్యవివాహాల వంటి సామాజిక సమస్యలపై ఆరా తీశారు. గిరిజన కుటుంబాలపై ఆర్థిక, సామాజిక పరిస్థితులు చూపుతున్న ప్రభావాన్ని తెలుసుకునేందుకు స్థానికులతో నేరుగా మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు.



ఈ క్షేత్రస్థాయి పర్యటనల్లో పారి స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ పువియరసు విద్యార్థుల బృందానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యార్థులు సేకరించిన సమాచారం వారి అకడమిక్ ప్రాజెక్టులు, పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. పుస్తకాల్లో చదివిన అంశాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం వల్ల సమాజంలోని వాస్తవ పరిస్థితులపై లోతైన అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహ, సమస్యలను విశ్లేషించే సామర్థం, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించాలనే ఉద్దేశంతో సేవా ఆధారిత అభ్యాసం, క్షేత్రస్థాయి అనుభవం, సమాజ భాగస్వామ్యం వంటి కార్యక్రమాలను యూనివర్సిటీ ప్రోత్సహిస్తోందని వివరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన సార్డ్స్ సంస్థ ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ'తలు తెలిపారు.

చివరి రోజున కోలాహలంగా నామినేషన్లు దాఖలు

మేయర్, మూడు డివిజన్లకు నామినేషన్లు దాఖలు చేసిన నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు

మంగళగిరి, నవంబర్ 16, ప్రభాతవార్త : మంగళగిరి తాడేపల్లి నగరపాల సంస్థకు ఈనెల 26వ తేదీజరగనున్న ఎన్నికలకు నామినేషన్ల దాఖలు చేసేందుకు చివరి రోజు అయిన సోమవారం కోలాహలంగా ఎంతో ఉత్సాహంగా నామినేషన్లు దాఖలు చేశారు. ఎంటీఎంసీ పరిధిలో 62 డివిజన్లు ఉన్నాయి. నవరంగ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేయర్ అభ్యర్థి గా కేతావత్ చందు నాయక్, 11వ డివిజన్ అభ్యర్థిగా సయ్యద్ రిజ్వానా,12వడివిజన్ అభ్యర్థిగా పహీదున్నీసా, 13వ డివిజన్ సందెసపల్లి సుశీల, 30వ డివిజన్ కు గుంటూరి దినేష్ బాబులు నామినేషన్లు దాఖలు చేశారు.ఈ సందర్భంగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు షేక్ జలీల్ మాట్లాడుతూ మహిళలకు, ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీలకు ప్రాధాన్యతను ఇస్తూ మా పార్టీ ఆధ్వర్యంలో మేయర్, మూడు డివిజన్లకు అభ్యర్థులను పోటీలో నిలబెట్టామన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ అభివృద్ధే లక్ష్యంగా మా పార్టీ అభ్యర్థులు పని చేస్తారని వారిని గెలిపించాలని జలీల్ ఓటర్లను కోరారు.



ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేయవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలదే : డా.ఏ.వి.సురేష్ కుమార్

చిలకలూరిపేట,నవంబరు16,ప్రభాతవార్త : స్థానిక శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న 59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం మూడో రోజు



కార్యక్రమాలు జరిగాయి. లయన్స్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట నిర్వహణలో ఈ కార్యక్రమాలు జరిగాయి. డా. చుక్కా విన్సెంట్ పాల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డా.ఏ.వి.సురేష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. పుస్తకాలు చదవటం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు చేసి పిల్లలను పఠనాసక్తులుగా చేయవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యాలదే అన్నారు. మార్కులు ప్రతిపాదికన ఉత్తమ పౌరులు కాలేరని, కేవలం గ్రంథ పఠనం ద్వారా మాత్రమే బాలలు భవిష్యత్ తరాలకు బలమైన పౌరులుగా మెలుగుతారని డా. సురేష్ కుమార్ అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు పుస్తక సమీక్ష పోటీ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పెద్దలు పెరుమాళ సురేష్, యక్కల రాజేశ్, డా.పీవీ సుబ్బారావు, డా.దార్ల బుజ్జిబాబు, గ్రంథాలయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సిబ్బంది అచ్చమ్మ, సరోజిని, సలోమి , సాంబిరెడ్డి , తదితరులున్నారు.

ఆక్వాన్ తుఫాను సన్నద్ధతపై అధికారుల చర్చలు

నాదెండ్ల,నవంబరు16,ప్రభాతవార్త : రెండు మూడు రోజుల్లో రానున్న ఆక్వాన్ తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ రోజు సాయంత్రం మండల స్థాయి అధికారులు సమావేశం అయ్యారు. ఆక్వాన్ తుఫాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై వారంతా చర్చించారు. సహాయక చర్యలకు అవసరమైన సిబ్బందిని ఆయా శాఖలు ముందుగానే సమకూర్చుకొని సిద్ధంగా ఉండాలని వారంతా అభిప్రాయపడ్డారు. బాధితులను గుర్తించి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. రైతులు ఎప్పటికప్పుడు తుఫాను ప్రభావాన్ని తెలుసుకునేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు కూడా తుఫాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేసేలా తగు ఏర్పాట్లు చేసుకోవాలని వారంతా నిర్ణయించారు. ఈ సమావేశంలో ఐసీడీఎస్ పీడీ నాగమల్లేశ్వరి, తహశీల్దార్ ఎస్. చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ వేంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.



వార్డు పర్యటనలో భాగంగా ఆలయానికి రూ.10 వేల విరాళం అందజేత

చిలకలూరిపేట,నవంబరు16,ప్రభాతవార్త : పట్టణంలోని 40వ వార్డు కౌన్సిలర్ జరపాల మోతి బాయి వార్డు పర్యటనలో భాగంగా సాంబశివ నగర్ పార్కు వద్ద ఉన్న ఆలయానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఆలయంలో నీటి సౌకర్యం కల్పించేందుకు నీటి మోటార్ ఏర్పాటు చేయాల్సి ఉండటంతో, తన వంతు సహాయంగా రూ.10 వేల నగదును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. వార్డులోని ప్రజల అవసరాలను గుర్తిస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సముద్రేశ్వరరావు, టీడీపీ నాయకులు చిన్న నాయక్,ఆలయ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు

సమయా పాలన లేకుండా క్వారీలో పేలుళ్లు

యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామ సమీపంలోని ఎర్రకొండ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, నిబంధనలను ఉల్లంఘిస్తూ భారీ పేలుళ్లు జరుపుతున్నారని కళాశాల యాజమాన్యం ఆరోపిస్తున్నారు. సమయపాలన లేకుండా ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో బ్లాస్టింగ్స్ నిర్వహిస్తుండటంతో పాఠశాల, కళాశాల భవనాలు భూకంపం వచ్చినట్లుగా కంపిస్తున్నాయని తెలిపారు. మైనింగ్ పేలుళ్ల కారణంగా కొండపై నుంచి పెద్దపెద్ద రాళ్లు ఎగిరిపడి పాఠశాల, కళాశాల ఆవరణలో పడుతున్నాయని, పలుమార్లు విద్యార్థులకు గాయాలయ్యాయని వాపోయారు. ఎప్పుడు ఏ రాయి వచ్చి పడుతుందోనన్న భయంతో తరగతి గదుల్లో కూడా ప్రశాంతంగా చదువుకోలేని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.ఈ సమస్యపై పలుమార్లు స్థానిక మైనింగ్ యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని కళాశాల యాజమాన్యం ఆరోపించారు. విద్యార్థుల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా కొనసాగుతున్న బ్లాస్టింగ్ కార్యకలాపాలను తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతున్నారు.విద్యాసంస్థలకు సమీపంలో ప్రమాదకరమైన బ్లాస్టింగ్స్ నిర్వహించకుండా తగిన చర్యలు తీసుకోవాలని, మైనింగ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సెయింట్ ఆన్స్ యాజమాన్యం అధికారులను వేడుకుంటున్నారు.

రిజిస్ట్రార్ పదవికి తీవ్ర పోటీ



అనుమాయులకోసం ప్రయత్నాలు..!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు16, ప్రభాతవార్త: ఏఎన్‌యు కొత్త రిజిస్ట్రార్ ఎవరనే దానిఎపై ప్రస్తుతం వర్సిటీ చర్చ జరుగుతుంది. ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ సింహాచలం మరో 40రోజుల్లో ఉద్యోగ విరమణ చేయనున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 2024 జూలై నుంచి ఆయన ఇన్‌చార్జ్‌గా పనిచేస్తున్నారు. గతంలో పలుమార్లు ఆయనను మార్చాలని అనుకున్నా ఆ పదవిని తీసుకునేవారు లేరని ప్రచారం చేశారు. అప్పట్లో బీసి సామాజిక వర్గంకు చెందిన ఇద్దరు ఆర్ట్స్ కళాశాల సీనియర్ అధ్యాపకులు పోటీపడ్డారు. దీనిని పసిగట్టిన ఓ విశ్రాంత అజ్ఞాత ప్రొఫెసర్ వీరిని మరొక కీలక పదవుల్లో నియమించారు. రిజిస్ట్రార్ పదవిలో ఉన్న వ్యక్తి ఉద్యోగవిరమణ చేసే వరకు కొత్త వారు ఆ పదవిని అడుగవద్దు అని చెప్పినట్లు తెలిసింది. మార్పులు చేర్పులు ఉంటే చేసుకోండని ఓ ప్రజాప్రతినిధి కూడా సూచించినట్లు వినికిడి. ఈలోగా వర్సిటీ 50ఏళ్ళ స్వర్ణోత్సవాల కార్యక్రమాల నిర్వహణ రావడంతో రిజిస్ట్రార్ మార్పు మరికొంత ఆలస్యం అయింది. ఆతరువాత మూడు నెలల్లో ఉద్యోగ విరమణ ఉండడంతో ఆయన మార్పు జరుగలేదు. మరొక 40 రోజులు మాత్రమే ఉండటంతో ఇప్పుడు రిజిస్ట్రార్ పదవి ఎవరికి దక్కుతుందో అని వర్సిటీలో చర్చమొదలైంది. అలాగే ఈపదవికి తీవ్రపోటీ కూడా నెలకొంది. ఎవరంతట వారు తమకు ఇవ్వాలని వారివారి సివి లను సిద్ధం చేసుకుని ప్రజాప్రతినిధుల ప్రసన్నత కోసం ఎదురుచూస్తున్నారు. కొందరు ప్రొఫెసర్‌లు ఒక అడుగు ముందుకేసి ఇప్పటికే కలువవల్సిన వారిని కలవడం జరిగింది. ప్రస్తుతం పదవిలో ఉన్న కొంతమంది కోఆర్డినేటర్‌లను కలిసి మీకు పదవులు రావడానికి ఎవరిని సంప్రదించారు. తమకు ఉన్న దారులను చూపాలని కోరుతున్నారు. ఈ పదవికి ఎస్‌సి, బిసి, మహిళ, కేటగిరిల్లో ప్రొఫెసర్‌లు ఆసక్తిచూపుతున్నారు. ఓసిలో కూడా ఒక వర్గం తమకు అవకాశం ఉందని తమ అభ్యర్థిత్వం కూడా పరిశీలించాలని వినతులు చేస్తున్నారు. కూటమిలో భాగస్వామిగా ఉండి కూడా తమకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని మంగళగిరిలోని ఒక పార్టీ కార్యాలయంలో పలుమార్లు పిర్యాదులు కూడా చేసినట్లు తెలిసింది.

దాచేవారు కావాలట..!

రిజిస్ట్రార్ హోదాను పొందే కొత్త ప్రొఫెసర్‌లకు పెద్ద బాధ్యతలు ఉండే అవకాశం ఉంది. పాలనాపరమైన వ్యవహారాలను రహస్యంగా ఉంచేవారు కావాలని కొందరు పెద్దలు పెద్దఎత్తున సంప్రదింపులు చేస్తున్నారు. మీకిది మాకది అనే నినాదం ప్రస్తుతం ఇక్కడ హాట్ టాపిక్‌గా మారింది. ఇది తెలిసి చూస్తుచూస్తు ఇరుక్కోవడం ఎందుకనే భావనలో పలువురు ఉన్నట్లు భోగట్ట. ఇదిలా ఉంటే తాము ప్రభుత్వానికి, ప్రస్తుత పాలకులకు సానుకూలంగా ఉంటున్నామని తమకు అవకాశాలు కల్పించాలని మరికొందరు కోరుతున్నారు. ఒక్క రిజిస్ట్రార్ పదవితో మరో 10 పదవులు మారే అవకాశాలున్నాయి. వీసిగా ఉన్న ఆచార్య గంగాధరరావు కూడా డిసెంబరులో మార్పులు చేయాలనే ఆలోచన చేస్తున్నారని వినికిడి. ఇప్పటి వరకు ఉన్న వారిలో మార్పులకు ప్రధానంగా జోడు పదవులు, ప్రస్తుతం చేస్తున్న పదవులకు సరైన న్యాయం చేయకపోవడం, సామాజిక వర్గాల అంశాలు, అదేవిధంగ ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు కీలకంగా ఉంటాయని తెలుస్తోంది.

ఆరోగ్య స్నుహను పెంపొందించడం ఈ శిబిరం లక్ష్యం

ప్రత్తిపాడు (వట్టిచెరుకూరు), నవంబర్ 16, ప్రభాతవార్త: కళాశాలకు చెందిన టీచింగ్, నాన్ టీచింగ్ మరియు డ్రైవర్లకు ఆరోగ్య స్నుహను పెంపొందించడమే ఈ శిబిరం ప్రతాన లక్ష్యమని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ కోయి సుబ్బారావు పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు



గ్రామ పరిధి ఉన్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ సహకారంతో టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సిబ్బంది కోసం రెండు రోజులపాటు ఉచిత ఆరోగ్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా. కోయి సుబ్బారావు, కార్యదర్శి శ్రీ కోయి శేఖర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించేందుకు ఈ శిబిరం ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. పరీక్షల ఫలితాల ఆధారంగా వైద్యులు అవసరమైన సలహాలు అందించడంతో పాటు, సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకు వ్యాయామం చేయడం, రక్తపోటు మరియు షుగర్ స్థాయిలను నియంత్రించుకోవడం గురించి అవగాహన కల్పించారని తెలిపారు.అవసరమైన వారికి తదుపరి పరీక్షలు మరియు చికిత్స కోసం ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్‌లో సంప్రదింపులకు ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. వ్యాధులను ముందుగానే గుర్తించడం, ఆరోగ్య స్నుహను పెంపొందించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. బాబు, డైరెక్టర్ డా.కె.హరిబాబు మాట్లాడుతూ..శిబిరం విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్స్ వైద్యులకు, సిబ్బందికి మరియు ఎన్.ఎస్.ఎస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరంలో భాగంగా ఇసిజి, 2డి ఎకో, రక్తపోటు, రక్తంలో షుగర్ స్థాయి పరీక్షలు నిర్వహించారు. హృదయ సంబంధ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడానికి ఇసిజి, 2డిఎకో పరీక్షలు, రక్తపోటు, మధుమేహం నియంత్రణకు అవసరమైన పరీక్షలు కూడా చేపట్టారు. కార్యక్రమంలో కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు తిమ్మాపురం విద్యార్థి వరుణ్ ఎంపి

యడ్లపాడు, నవంబర్ 16, ప్రభాతవార్త : రాష్ట్రస్థాయి అండర్17 సాఫ్ట్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని తిమ్మాపురం హైస్కూల్ విద్యార్థి వరుణ్ ఎంపికయ్యాడు. ఆదివారం చుండూరులో నిర్వహించిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో వరుణ్ పాల్గొననున్నాడు. పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థి వరుణ్‌ను హైస్కూల్ ఉపాధ్యాయ బృందం అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



అండర్19 జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు వాగ్దేవి కళాశాల విద్యార్థుల ఎంపి

నరసరావుపేట టౌన్, నవంబర్ 17 (ప్రభాతవార్త): అథ్లెటిక్స్ పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో పశ్చిమ గోదావరి



జిల్లా పెదవేగి గురుకుల పాఠశాలలో నిహ్వించిన రాష్ట్రస్థాయి అండర్19 ఎస్‌జీఎఫ్ (శీబీనీ) అథ్లెటిక్స్ టోమ్నెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచి సుమారు 1,250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల నుంచి 10 మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించగా, ముగ్గురు విద్యార్థులు ఆరు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కుంచాల చంద్రశేఖర్ ట్రిపుల్ జంప్‌లో ప్రథమ స్థానం, 400 మీటర్ల హర్డిల్స్‌లో తృతీయ స్థానం సాధించారు. గుమ్మా వెంకట నాగరాజు షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం సాధించాడు. భూక్యా నరసింహ నాయక్ 4 400 మీటర్ల రిలేలో ద్వితీయ స్థానం సాధించి ప్రతిభ చాటాడు. డిసెంబర్‌లో హర్యానాలో నిర్వహించనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీస్థాయికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమన్నారు. కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కపిలవాయి రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, పి.వి. అచ్యుతరావు, ఫిజికల్ డైరెక్టర్ రాయల ఆంజనేయులు విద్యార్థులను అభినందించారు.

విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేందుకు పుస్తక ప్రదర్శన

నరసరావుపేట, నవంబర్ 16 (ప్రభాతవార్త): నరసరావుపేట శాఖ గ్రంథాలయం నందు 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రెండో రోజు గ్రంథాలయ నిర్వాహకుడు జె. కృష్ణ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శనలో వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలు, పురాణ కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు, నవలలు తదితర పుస్తకాలను ప్రదర్శనకు ఉంచారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పుస్తక ప్రదర్శనలో పాల్గొని పుస్తకాలను ఆసక్తిగా పరిశీలించారు.

అట్టహాసంగా కూటమి చైర్మన్ అభ్యర్థి రూపేష్ గుప్తా నామినేషన్

నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త : కూటమి తరఫున చైర్మన్ అభ్యర్థిగా బరిలోకి దిగిన నాగసరపు రూపేష్ గుప్తా నామినేషన్ ర్యాలీ సోమవారం అట్టహాసంగా సాగింది. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ర్యాలీలో పాల్గొని తమ అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు హాజరై రూపేష్ గుప్తాకు మద్దతు ప్రకటించారు.నామినేషన్ దాఖలు అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రూపేష్ గుప్తా మాట్లాడుతూ, చిన్న వయసులోనే చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబం 1983 నుంచి తెలుగుదేశం పార్టీతో కొనసాగు తోందని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ విజన్‌కు అనుగుణంగా నరసరావుపేట పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, భవిష్యత్తులో అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ వారి ఆశీస్సులు కోరుతానన్నారు. గతంలో 34 వార్డులుగా ఉన్న నరరావుపేట మున్సిపాలిటీ ప్రస్తుతం 48 వార్డులకు విస్తరించిందని, అన్ని వార్డులు, ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ అందరినీ కలుపుకొని సమయ్యంతో ముందుకు సాగుతానని, ఎన్నికల్లో కూటమి ఘనవిజయం సాధించేలా కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నాగరపు సుబ్బరాయ గుప్తా, నాగసరపు రూపేష్ గుప్తా,కూటమి నాయకులు పాల్గొన్నారు.



ప్రతిపక్షాన్ని చూసి కూటమి ప్రభుత్వం బయపడుతుంది

విలేకర్ల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 17 ప్రభాతవార్త :: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీతో సహా ప్రతిపక్ష పార్టీలు బలపర్చిన అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌లు రాసిన పుస్తకం భవిష్యత్